తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 20 ఫిబ్రవరి 2025 | పేజీలు : 20

## ఘనంగా చత్రపతి జయంతి వేడుకలు

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



చైతన్యపురి డివిజన్ పరిధిలోని చత్రపతి శివాజీ జంక్షన్ లో శివాజీ మహారాజ్ 395 వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, శివాజీ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దాసరి మల్లేశం, పేరాల చంద్రశేఖర్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొగల్ ల నియంతృత్వ పాలన ను అంతముందించి, మరాఠా సామ్రాజ్యాన్ని నిర్మించిన మహానీయుడు శివాజీ అని అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం శివాజీ మహారాజ్ చేసిన సేవలు మరువలేవని కొనియాడారు. శివాజీ ధీరత్వం, పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమన్నారు. శివాజీ వేషధారణతో గుర్రాలపై ఊరేగింపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శివాజీ అభిమానులకు, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబాకాంత సుర్వే, అశోక్ కుమార్, ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, పి పవన్ కుమార్, దాసరి జయప్రకాష్, ధనరాజ్, శేఖర్ పటేల్, ఎం మోహన్, శివాజీ అభిమానులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలో త్రిముక పోరు!

### బిజెపి కి చెక్ పెడుతున్న కాంగ్రె స్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

### హోరా హోరీగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

### త్రిముఖ పోటీలో ముందు వరు సలో కాంగ్రెస్ అభ్యర్థి

ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 19, (ప్రజా జ్యోతి)

కరీంనగర్, అదిలాబాద్, నిజా మాబాద్, మెదక్, పట్టభ ద్రుల నియోజకవర్గంలో తీసుకుంటే త్రిముక పోరు కొన సాగుతుం ది. ముందు వరుసలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉండగా రెండవ స్థానంలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, బి ఎస్ పి అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ పోటీ పాడుతున్నారు. ప్రధానంగా అభ్యర్థులు నేతలు ఎంపీ, ఎ మ్మెల్యే పై ఆధారపడి ప్రచారం చేయడం, గెలుపు ఓటమి పై ప్రభావితం చేస్తుంది. ముఖ్యం గా ఉత్తర తెలంగాణ జిల్లాల కాంగ్రెస్ ఎక్కువ గెలుపు అవ కాశాలు ఉన్నాయి. ఇకపోతే ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పిసిసి అ ధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రంగంలోకి దిగడం గెలుపు కు అవకాశాలు తీసు కొస్తున్నా యి.మరోవైపు గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా జీవన్ రెడ్డి గెలుపొందిన విష యం తెలిసిందే. కాంగ్రెస్ లో కీలక పదవుల్లో ఉన్న పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివా స్ రెడ్డి నిజామాబాద్ ఉమ్మడి జిల్లా చెందినవారు కావడం, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మంత్రులు శ్రీధర్ బాబు, తమ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మె ల్సీ జీవన్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారు. అలాగే ఉమ్మడి మెదక్ జిల్లాలో మంత్రి దామో దర్ రాజనర్సింహ మెదక్ - మిగతా4లో



# సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలవడం అభినందనీయం

**హెచ్ ఎఫ్ సి వి ఫాండషన్ తృతీయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

**సంస్థ సేవలను కొనియాడిన ఏసిపి హన్మంత్ రావు... ఎల్లవేళలా సైబర్ క్రైమ్ బాధితులకు అండగా ఉంటాం**

**హెచ్ ఎఫ్ సి వి ఫాండషన్ స్థాపకుడు పులి అరవింద్ కుమార్**



కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :

హెచ్ ఎఫ్ సి వి ఫాండషన్ సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలవడం అభినందనీయమని శేరిలింగం పల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. బుధవారం నియోజకర్గం పరిధిలోని కేపీ హెచ్ బి బస్టాప్ సమీపంలోని పి ఎన్ ఆర్ ఎంపైర్ లో జరిగిన హెల్ప్ ఫర్ సైబర్ విక్టిమ్స్ ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్ ఎఫ్ సి వి ఫాండషన్ ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వివిధ రకాలుగా సైబర్ క్రైమ్ నేరాలకి గురయిన బాధితుల సమస్యలను పరిష్కరించడం, ఎందరో జీవితాలకు భరోసాని, ధైర్యాన్ని ఇవ్వడం హెచ్ ఎఫ్ సి వి ఫాండషన్ కి, స్థాపకుడు పులి అరవింద్ కుమార్ కె చెందిందన్నారు. బాలానగర్ జోన్ ఏసిపి హన్మంత్ రావు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా సైబర్ క్రైమ్ బాధితులకు సేవలందించడం అభినందనీయమని కొనియాడారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హెచ్ ఎఫ్ సి వి ఫాండషన్ స్థాపకుడు పులి అరవింద్ కుమార్ మాట్లాడుతూ 2022 ఫిబ్రవరి 19న ప్రారంభమయిన తమ సంస్థ మూడవ వార్షికోవత్సవం చేసుకోవడం ఆనందంగా ఉందని, సంస్థ ఎల్లవేళలా సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలుస్తుందని, తమ సేవలు మునుముందు ఇలాగే కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరి గుట్ట సీఐ నర్సింహా, జీడిమెట్ల సీఐ మల్లేష్, ఎస్ ఐ లు శంకర్, రవి కిరణ్, అబ్దుల్, అడ్వకేట్ శ్వేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం

**పట్టభద్రులు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ఆశీర్వదించాలి**

**కోఆర్డినేటర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :

27 న జరగనున్న మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ అధినేత డా. వూట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటును వేసి భారీ మెజారిటీతో నరేందర్ రెడ్డి ని గెలిపించాలని పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా లోని స్థానిక సత్య కన్వెన్షన్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లతో ఆత్మీయ సమ్మేళనంలో ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర బీసీ, ఎస్సి, ఎస్టి, మైనార్టీ శాఖ ప్రభుత్వ ప్రధాన సహదారు షబ్బీర్ ఆలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కారు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మి కాంతారావు, ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ అధినేత డా. వి. నరేందర్ రెడ్డి, కోఆర్డినేటర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు . ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 50 వేలకు పైగా ఉద్యోగాలను యువతకు ఇప్పించిందని, అన్ని వర్గాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ లోనే సముచిత న్యాయం జరుగుతుందని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుటుందని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రాష్టం ఎంతో అభివృద్ధి చెందబోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టభద్రులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గంలో ఘనంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు










**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలుకూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో అంగరంగ వైభవంగా జరిపారు.
కూకట్ పల్లి ప్రజలు మెచ్చిన నాయకుడు, ప్రజల పక్షపాతి, జన హృదయనేత, మనసున్న మారాజు, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, కూకట్ పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథకంలో ముందుకు నడిపిస్తున్న ప్రజా నాయకుడు, హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినాన్ని పురస్కరించుకొని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ సతీష్ అరోరా ముసాపేట లోని శ్రీ చిత్తారమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొరకు ప్రత్యేక పూజలు నిర్వహించి వారు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని అమ్మ వారిని వేడుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ శిరీష బాబురావు, సతీష్ అరోరా చేతులమీదుగా కేక్ కట్ చేసి హార్దిక శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, రాజేష్ రాయ్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనిత శ్రీపాద, డివిజన్ మహిళా అధ్యక్షురాలు అరుణ శెట్టి, దండు యాదగిరి, హరినాథ్, పవన్ కుమార్, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, మున్నా, అశోక్ భూమండ్ల, అంజి గౌడ్, జిమ్ గోపాల్, భాస్కర్ రావు, లక్ష్మణ్ గౌడ్, భీమ్ రావు, కళ్యాణ్, ఖాజా పాషా, ఫయాజ్, ఏజాస్, ప్రభాకర్, వెంకటేష్, నవీన్, కృష్ణా నాయక్, లీడర్ బాబు, బందెప్ప, లక్ష్మి రాజ్యం, పద్మ, లావణ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

**ఫతేనగర్ డివిజన్ లో లి**
కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, జననేత, మాధవరం కృష్ణారావు జన్మదిన సందర్భంగా ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కేక చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. అదేవిధంగా ఎమ్మెల్యే జన్మదిన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో 300 మంది విద్యార్థి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**బాలానగర్ డివిజన్ లో**
కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినం శుభ సందర్భంగా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక నగర్ లోని కార్పొరేటర్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యులతో కలిసి భారీఎత్తున కేక్ కట్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇందిరా నగర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ చేసి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, బస్తీ వాసులు, అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**ముసాపేట్ డివిజన్ లో**
కూకట్ పల్లి అభివృద్ధి ప్రధాత, డైనమిక్ లీడర్, శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ విద్యార్థి విభాగం మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు జిల్లా అక్షయ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గానికి అభివృద్ధిని పరిచయం చేసిన నాయకుడు కృష్ణారావు అని, ప్రతి గల్లీలో తనదైన శైలిలో అభివృద్ధి చేసి చూపించారని అన్నారు. ప్రతి నిత్యం ప్రజల సంక్షేమం కోసం పరితపించే నాయకుడని కితాబిచ్చారు.
ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు జిల్లా గోపాల్, నపారి చంద్రశేఖర్, రమేష్ యాదవ్, అశోక్, నర్సింగ్ రావు, బాబు రావు, వేణు, తుకారాం, విష్ణు, రాజు, తూము మనోజ్, నిఖిల్, జైరాజ్, వినోద్, కృష్ణ, చిరంజీవి, రమేష్, మంగమ్మ , హరిత, సూర్యకళ, రమాదేవి, శాంత,లావణ్య, సుజాత, శోభ, శిరీష, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

**బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్**

**క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మొదటి బహుమతి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ రూ. 30,000 అందజేత**




**నందిగామ, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి)**
క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీయాదవ్ అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలం వీరన్నపేట గ్రామంలో కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడలతో స్నేహపూరిత వాతావరణం నెలకొంటుంది అన్నారు. యువత చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. అనంతరం టోర్నమెంట్ విజేతలకు మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అందజేసిన రూ. 30వేలను విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు హఫీజ్, శ్రీధర్ రెడ్డి నాయకులు రాములు, సత్య ప్రమోద్, జబ్బార్, జిల్లేడు వెంకటేష్, రవి యాదవ్, రెడ్డి నర్సింలు, పద్మారం మాణయ్య, రాములు, గౌస్, ధీమ గణేష్, పాండు, స్థానిక నాయకులు రమేష్, వెంకట్రాములు, సలీం, జహంగీర్, మొగులయ్య, నర్సింలు, అమీర్, నరేష్, సత్యం, శేఖర్ తదితరులు, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసిన బండి రమేష్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బుధవారం ఆయన కార్యాలయంలో కలిశారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సుమారు గంటకు పైగా ఇరువురు చర్చించారు. ముఖ్యంగా జాతీయ రహదారితో పాటు స్థానిక రహదారుల పైన ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళ ఏర్పడే రద్దీ, ట్రాఫిక్ సమస్యలు, మురికి నీటిపారుదల పరిసర ప్రాంతాలు చెరువులు, కుంటల్లో దోమలు విపరీతంగా వ్యాపిస్తున్నాయని వాటి కట్టడికి తీసుకోవాలని చర్యలను వెంటనే చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం హయాం లో సర్దార్ పటేల్ నగర్ హస్మత్ పేట లో ఏర్పాటు చేసిన మోడల్ రైతు బజార్లు నేటికీ కూడా బిఆర్ఎస్ నాయకుల కబంధహస్తాల్లో ఇరుక్కుపోయాయని వాటిని విడిపించాలని సూచించారు. కెపిహెచ్బి లో కట్టాల్సిన వంద పడకల ఆసుపత్రి, మూసాపేట వై జంక్షన్ లో నిర్మించాల్సిన ఫ్లైఓవర్ బ్రిడ్జి, రహదారుల విస్తరణ వీధి దీపాల ఏర్పాటు త్రాగునీరు సమస్యలతో పాటు నియోజకవర్గంలో భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు వాటికి నిధుల విడుదల వంటి అంశాలపై రమేష్ జోనల్ కమిషనర్ తో కూలంకషంగా చర్చించారు. అదేవిధంగా మలేషియా టౌన్షిప్ లోని సీనియర్ సిటిజన్స్ కు పక్కనే గల పార్కులో వాకింగ్ కు సైతం అనుమతించడం లేదన్న టౌన్షిప్ అసోసియేషన్ సభ్యుల ఫిర్యాదు పై జోనల్ కమిషనర్ స్పందించారు. సమస్య పరిష్కారం కోసం హామీ ఇచ్చారని బండి రమేష్ తెలిపారు.

## మల్కం చెరువు తరహాలో తటాకాల సుందరీ కరణ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

**-హెచ్ఎండిఏ అధికారులతో కలిసి చెరువుల పరిశీలన**



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
శేరిలింగంపల్లి జోన్ లో తటకాలను పూర్తిస్థాయిలో సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. మల్కం చెరువు తరహాలో గంగారం ,పటేల్ కుంట చెరువులను అభివృద్ధిపరిచి ఆహ్లాదానికి నెలవుగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. హెచ్ఎండిఏ ,జిహెచ్ఎంసి అధికారులతో కలిసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి బుధవారం పటేల్ కుంట,గంగారం చెరువులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ ఎం డి ఏ నిధులతో చెరువుల అభివృద్ధి,సుందరీ కరణ చర్యలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.చెరువుల విస్తీర్ణం గుర్తించి చుట్టూ పటిష్టమైన బండ్ ఏర్పాటు ,లాన్, వాకింగ్ ట్రాక్, అందమైన విద్యుత్ లైట్లు, చిన్నారులకు ఆటపరికరాలను ఏర్పాటు చేస్తామన్నారు.ఇందుకు సంబంధించి సమర్థమైన ప్రణాళికలను రూపొందించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులకు సూచించారు.చెరువుల సుందరీ కరణ, అభివృద్ధికి సంబంధించిన పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా ముందస్తుగా న్యాయపరమైన అంశాలన్నింటిని పరిష్కరించి ముందుకు సాగాలని ఆదేశించారు.మాల్స్ ,హాల్స్ లకు ప్రత్యామ్నాయాలుగా పచ్చదనంతో ఆహ్లాదం అందించేలా చెరువుల సుందరీ కరణ చేస్తామన్నారు.ప్రతి చెరువును పిక్నిక్ స్పాట్గా మలచి శేరిలింగంపల్లి జోన్ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసేలా చర్యలు చేపడతామని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు. .వీటి పర్యవేక్షణ పై ఏర్పాటు చేసిన అధికారులు విలువైన స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా విజిలెన్స్ పెట్టాలని, చెరువుల పరిసరాలలో నిర్మాణ, ఇతర వ్యర్థాలు వేయకుండా పకడ్బందీగా పర్యవేక్షించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ సీఈ రవీందర్ చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డి ,వైద్యాధికారి డాక్టర్ రవి, డిఈ దుర్గాప్రసాద్ ,ఇరిగేషన్ డీ ఈ నళిని, హెచ్ఎండిఏ అధికారులు పాల్గొన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని దుర్గం చెరువును హెచ్ఎండిఏ ,ఇరిగేషన్ అధికారులతో కలిసి జాయింట్ తనిఖీని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మురుగునీరు చేరకుండా చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై అధికారులతో జోనల్ కమిషనర్ సమీక్షించారు.ప్రత్యేక పైప్లైన్ ద్వారా మురుగునీటి డైవర్షన్ చర్యలు తీసుకోవాలని సూచించారు.చెరువు పరిసరాలలో నివసించే ప్రజల నివాసాల నుంచి వచ్చే మురుగునీరు చెరువులోకి చేరకుండా, స్వతహాగా పైప్ లైన్లతో డ్రైనేజీలకు అనుసంధానించుకునేలా అవగాహన కల్పించాలని జోనల్ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ సీఈ రవీందర్ డిప్యూటీ శివకుమార్ రెడ్డి, ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ నళిని ,ఏఈ పావని , డీసి ముకుంద రెడ్డి,ఎలక్ట్రికల్ ఈఈ మల్లికార్జున్, వైద్యాధికారి చంద్రశేఖర్ ,ఎంటమాలజీ సహా ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేసిన శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి నియోజకవర్గ పేదల పెన్నిధి బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అభివృద్ధి ప్రదాత మాధవరం కృష్ణారావు పుట్టినరోజు సందర్భంగా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ 115 డివిజన్ లో మారనత చర్చిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లలతో కేక్ కట్ చేసి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ఫొటో పెట్టుకున్నందుకు సిరిసిల్లలో టీస్టాల్ మూసివేయించారు

**యజమాని ఆవేదన**

**ట్రేడ్ లైసెన్స్ లేకపోవడంతో చర్యలు తీసుకున్నామని అధికారుల వివరణ**

**కేటీఆర్ ఫొటో తీసేయడానికి నిరాకరించడంతో కక్ష కట్టారని ఓనర్ ఆరోపణ**

**నాలుగేళ్లుగా అక్కడే, అదే పేరుతో టీ స్టాల్ నడుపుతున్నట్లు వెల్లడి.**

**రాజన్న సిరిసిల్ల :** తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ పేరు, ఫొటో పెట్టుకున్నందుకు అధికారులు తన టీ స్టాల్ మూసి వేయించారని సిరిసిల్లకు చెందిన ఓ వ్యక్తి ఆరోపించారు. కలెక్టర్ కక్ష గట్టి తన టీస్టాల్ బలవంతంగా మూసి వేయించాడని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రానికి చెందిన బత్తుల శ్రీనివాస్ నగరంలోని బతుకమ్మ ఘాట్ లో టీ స్టాల్ పెట్టుకుని జీవిస్తున్నారు. కేటీఆర్ మీద అభిమానంతో తన టీ స్టాల్ కు ఆయన పేరే పెట్టుకున్నానని, ఆయన ఫొటోలను ఏర్పాటు చేసుకున్నానని చెప్పారు. గత నాలుగేళ్లుగా అదే ప్రాంతంలో టీ స్టాల్ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని తెలిపారు. ఇటీవల మున్సిపల్ అధికారులు టీ స్టాల్ వద్దకు వచ్చి కేటీఆర్ ఫొటో తొలగించాలని చెప్పారన్నారు. టీస్టాల్ లేకపోయినా పర్వాలేదు కానీ తాను మాత్రం కేటీఆర్ ఫొటో తొలగించబోనని తాను చెప్పడంతో కలెక్టర్ ఆగ్రహించి తన టీ స్టాల్ ను బలవంతంగా

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ 359వ జయంతి వేడుకలు



**కేశంపేట ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)**

ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ 359 జయంతి వేడుకలు సందర్భంగా కేశంపేటలోని అంబేద్కర్ ముఖ్య కూడలిలో చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం చత్రపతి శివాజీ చేసిన సేవలను కొనియాడారు ధర్మస్థాపన కోసం ఆయన చేసిన పోరాటం గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మహిపాల్ మహారాజ్ గట్టిప్పలపల్లి మండల కన్వీనర్ జగన్ మహారాజ్ కేశంపేట మండలం కో కన్వీనర్ రవి ఆనంద్ మండల కోశాధికారి విష్ణు మండల నాయకులు కృష్ణ పురుషోత్తం నరేష్. ప్రవీణ్ రూపే ష్ తోపాటు పలువురు పాల్గొన్నారు

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహ రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతిని**

మన్సూరాబాద్ డివిజన్లోని వివిధ ప్రాంతాలలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బొమ్మలగుడి శివాజీ చౌరస్తా - కొప్పుల నర్సింహ్మా రెడ్డి రోడ్డులో. జడ్జ్స్ కాలనీలో. ఎల్.బి నగర్ వార్డు కార్యాలయం వద్ద నిర్వహించిన 395వ జయంతి మహోత్సవ వేడుకలు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి వివిధ కాలనీ సంక్షేమ సభ్యుల, శివాజీ అభిమానులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ చెప్పిన కొన్ని స్ఫూర్తినిచ్చే మాటలు మీరు ఉత్సాహంగా ఉన్నప్పుడు, పర్వతం కూడా మట్టి కుప్పలా కనిపిస్తుంది. స్వేచ్ఛ అనేది ఒక వరం దీనిని ప్రతి ఒక్కరూ పొందే హక్కు ఉంది. స్త్రీలకున్న హక్కుల్లో గొప్పది తల్లికావడమే. ఇంకా ఎన్నెన్నో ఇలాంటి స్ఫూర్తిదాయకమైన మాటలను చెప్తూ ప్రజలను ఉత్తేజపరిచే విధంగా ముందుకు తీసుకెళ్లే వారిని అన్నారు. అనంతరం శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని మరియు తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ,చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ ఒక్కరేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గుప్త,మాధవ్ రెడ్డి,శ్యామ్ సుందర్ రెడ్డి,కృష్ణ గౌడ్, ప్రమోద్ రెడ్డి,బుల్లెట్ సాయి యాదవ్, హరిప్రసాద్,లక్ష్మా రెడ్డి,ఊర్మిళ,చంద్ర శేఖర్ రెడ్డి,నవీన్ రావు,అంజయ్య గౌడ్, కొండల్ రెడ్డి,ఎల్లా రెడ్డి,మోహన్ రెడ్డి,కృష్ణ రెడ్డి,నక్క రాజేష్ గౌడ్, పాతూరి శ్రీధర్ గౌడ్,కడారి యాదగిరి,.శ్యామ్ సుందర్ రెడ్డి,జయ తేజ,రఘుమ రెడ్డి,నరసింహుడు, అప్పా రావు మరయు వివిధ కాలనీవాసులు, బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- సిఐ లిక్కి కృష్ణంరాజు**

**- సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై విస్తృత అవగాహన**



**యాచారం, జనవరి 19 (ప్రజాజ్యోతి):**

సామాజిక మాధ్యమాల్లో మోసపూరిత ప్రకటనలతో బురిడీ కొట్టిస్తున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ లిక్కి కృష్ణంరాజు అన్నారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణ, దొంగతనాలు, చెడు వ్యసనాలపై హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీసులు గ్రామాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం కురుమిద్దలో సిఐ ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల తీవ్రత క్రమంగా పెరుగుతోందని అపరిచిత వ్యక్తులు ప్రలోభాలకు గురిచేసి ఫోన్ ద్వారా బ్యాంకు ఖాతా, ఆధార్, ఓటీపీలు అడిగితే పోలీసులను సంప్రదించాలన్నారు. ఫైబర్ నేరాల పట్ల మేల్కోకపోతే సైబర్ మోసాల వలలో చిక్కినట్లే అన్నారు. ఆధునిక కాలంలో మనిషి మనుగడా టెక్నాలజీతో ముడిపడి ఉందని పెరుగుతున్న టెక్నాలజీతో సైబర్ నేరాలు కూడా అదే తరహాలో పెరిగిపోతున్నాయని సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచంచారు. డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తుందని డ్రగ్స్ కు అలవాటు పడి బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ ను అంతమొందించేందుకై ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. డ్రగ్స్ వినియోగం తమ దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై తేజం రెడ్డి, ఇతర పోలీసులతోపాటు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు




భరతజాతి వీరత్వానికి ప్రతీక అయిన చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని లెక్చరర్స్ కాలనీలో,శక్తి ఇన్ఫ్రా డెవలపర్స్ కార్యాలయం ఆవరణలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా భాజపా కార్యవర్గ సభ్యులు బోడ యాదగిరి గౌడ్ పాల్గొని ప్రసంగించారు.నేటి యువత చత్రపతి శివాజీని ప్రేరణగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శక్తి ఇన్ఫ్రా బాధ్యులు వెంకటరమణ గౌడ్, మహేందర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, మాధవ్,వెంకన్న,నరేందర్ రెడ్డి, నరేష్ ,కిరణ్ గౌడ్,మోహన్ గౌడ్,వెంకన్న,వేణు, రవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించకపోవడంవల్లే పాడి రైతుల ఆందోళన

- మదర్ డైరీ సొసైటీ చైర్మన్ మహేందర్ రెడ్డి
- పాలు పారబోసి నిరసన వ్యక్తం చేసిన రైతులు
- పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని రైతుల ధర్నా



**యాచారం, జనవరి 19 (ప్రజాజ్యోతి):**

ప్రభుత్వరంగ సంస్థ మదర్ డెయిరీని నమ్ముకొని గత 25 ఏళ్లుగా పాలను విక్రయిస్తున్న పాడి రైతులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని మదర్ డైరీ సొసైటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. బుదవారం కుర్మిద్దలో పాడి రైతులు తమపాలను నేలపై పారబోసి పెండింగ్ పాల బిల్లులు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ మదర్ డైరీ సొసైటీ కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడారు. బిల్లులు పెండింగ్లో ఉండటంతో పశు పోషణ భారమైందని తద్వారా రోజువారి ఖర్చులకు అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు.

దాదాపు నలబై లక్షలకు పైగా బిల్లులు రావాలని తెలిపారు. బిల్లులు చెల్లించపోతే మదర్ డైరీ సంస్థ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సంస్థ బయట నుండి ట్యాంకర్ల ద్వారా పాలను కొనుగోలు చేసి వారికి వెంటనే డబ్బులు ఇస్తున్నారని అన్నారు. మదర్ డైరీని ప్రభుత్వ సంస్థ అయిన విజయ్ డైరీలో విలీనం చేసి ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ సొసైటీ డైరెక్టర్లు, పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మహేందర్ రెడ్డి ఆస్పత్రిలో మహిళా మృతి పై విచారణ

**- ఆసుపత్రిలో విచారణ చేసిన అదనపు ఇంచార్జి డిప్యూటీ డిఎంహెచ్ఓ నాగేంద్రబాబు**

**చేవెళ్ల ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ):**



చేవెళ్ల మండల కేంద్రంలోని పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్ లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మమత అనే మహిళా మృతి చెందిన సంగతి విధితమే. ఈ ఘటనకు సంబంధించి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి విచారణకు ఆదేశించినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో చేవెళ్ల అదనపు జిల్లా ఇంచార్జ్ వైద్యాధికారి డా. నాగేంద్రబాబు బుధవారం పిఎంఆర్ జనరల్ ఆస్పత్రిలో విచారణ చేశారు. విచారణ గూర్చి చేవెళ్ళ డిప్యూటీ డిఎంహెచ్వోను వివరణ కోరగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ సంబంధించిన డిటెయిల్స్ కలెక్ట్ చేశామని చెప్పారు. కాగా హైదరాబాద్లోని ప్రీమియర్ ఆసుపత్రిలో చికిత్స పొందిన వివరాలు కలెక్ట్ చేయవలసి ఉందన్నారు. ఈ రిపోర్ట్స్ రంగారెడ్డి జిల్లా వైద్యాధికారికి సబ్మిట్ చేస్తామని తెలిపారు. ఈ ఎంక్వయిరీ లో శంకర్పల్లి మండలం వైద్యాధికారి డా. రేవతి సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు హర్షనీయం

**ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సింగారంలో సిసి రోడ్లు**



యాచారం, జనవరి 19 (ప్రజాజ్యోతి): గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర బిజెపి ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని బిజెపి నాయకులు అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సింగారంలో బుధవారం సీసీ రోడ్లు నిర్మించారు. సిసి రోడ్లను బిజెపి నాయకులు పరిశీలించారు. నూతనంగా సిసి రోడ్లు నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు చేయడం సంతోషకరమని గ్రామంలోని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి, నిధులు కేటాయించేలా సహకరించిన మాజీ ఎంపీపీ కొప్పు సుకన్య భాషకు నాయలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్ర్యమంలో బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, బొల్లు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## చదువు ఎలా సాగుతోంది..? భోజనం ఎలా పెడుతున్నారు..?

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొందుర్గ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను అకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

విద్యార్థుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే



**నందిగామ, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):**

మీ చదువు ఎలా కొనసాగుతోంది మీకు సరైన వసతులు ఉన్నాయా భోజనాలు సరిగ్గా పెడుతున్నారా అంటూ విద్యార్థులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బుధవారం నాడు షాద్ నగర్ పరిధిలోని కొందుర్గ్ మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి నేరుగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గురుకులాలతో పాటు సంక్షేమ వసతి గృహాలలో చదువులు కొనసాగించే పేద విద్యార్థుల కోసం వారి భవిష్యత్తు కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని అది వారి భవిష్యత్తు కు పెట్టుబడి అని అదే రీతిలో విద్యార్థులు బాగా చదువుకోని తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని వారు భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అవరోధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ జీవితం స్ఫూర్తిదాయకం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):**

చత్రపతి శివాజీ మహారాజ్ జీవితం భావితరానికి స్ఫూర్తిదాయకమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మున్సిపాలిటీ బుల్కపూర్ వార్డులో మరాఠా యోధుడు ధర్మ పరిరక్షకుడు భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి పాలభిషేకం చేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ చత్రపతి మహారాజ్ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఆయన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు అండగా కౌన్సిలర్ ముందడుగు

**తాగునీటి కోసం విద్యార్థుల ఆకాంక్షను నెరవేర్చిన కౌన్సిలర్ వీరమని హేమ దేవేందర్ ముదిరాజ్**



**నందిగామ, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):**

అటు రాజకీయపరంగా ఇటు ప్రజా సేవలో తనకు తానే సాటి అని నిరూపించుకొని సేవలందిస్తున్న కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ తన కుటుంబం మొత్తం గత 20 సంవత్సరాల నుండి అటు రాజకీయపరంగా ప్రజల కు అందుబాటులో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి సేవలందిస్తూ చిరస్థాయిగా ప్రజల్లో తనకంటూ ముద్ర వేసుకున్నారు. బుధవారం కొత్తూరు పురపాలక పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాభిస్తున్న విద్యార్థులు ఫిల్టర్ మిషన్ చెడిపోవడంతో తాగునీటి సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. దీంతో ఎంఈఓ అంగూర్ నాయక్ వీరమోని దేవేందర్ ముదిరాజ్ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి ఫిల్టర్ మర్మతుల కొరకై తన సొంత నిధులు ఎంఈఓ అంగుర్ నాయక్ సమక్షంలో స్కూల్ ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... గత 20 సంవత్సరాలుగా ప్రజలు మాపై నమ్మకంతో ప్రజాసేవ చేయడానికి ఎన్నుకుంటున్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సేవ కు అంకితమైన మనీ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మంచినీటి కొరతపై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంఈఓ అంగూర్ నాయక్ తన దృష్టికి తేవడంతో వెంటనే తన సొంత నిధులతో మర్మదులు చేయించాలని నిధులు వారికి అందించడం జరిగిందని తెలిపారు. తను కూడా ఇదే విద్యాలయంలో విద్యాభ్యసించిన దేవాలయం అని అన్నారు. ఇలాంటి దేవాలయంలో విద్యార్థులు విద్య బుద్ధులు నేర్చుకుని ఉన్నత శిఖరాలకు ఎదిగే వారి భవిష్యత్తుకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండడానికి చిన్నపాటి సహాయాన్ని అందించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు బలప్రసాద్, రాజు , రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి



# ఎమ్మెల్సీ ఎన్నికలో త్రిముక పోరు!

-మొదటిపేజీ తరువాయి

నా యకులు మైనంపల్లి హను మంతరావు ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సీ తక్క పని చేస్తున్నారు. ఇలా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు రంగంలోకి దిగడంతో ఆ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం అనే ప్రచారం జరుగు తుంది. మరోవైపు నరేందర్ రె డ్డి ఆల్ఫోర్స్ విద్య సంస్థల అధి నేత గా రంగంలోకి దిగడమే కా కుండా ఓటర్ల జాబితాలో ఓట ర్లను నమోదు చేయించడంలో ముందు వరుసలో ఉన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియ మొద లు కాగానే నాలుగు ఉమ్మడి జి ల్లాలో తమ బృందంతో నమో దు కార్యక్రమం ప్రత్యేకంగా చేప ట్టారు. ఇలా మెజారిటీ ఓటర్ల సంఖ్యను నమోదు చేయడం లో ముందు ఉన్నారు. దీనికి తోడు కరీంనగర్, నిజా మాబా ద్, మెదక్ జిల్లాలో తన సంస్థ ల ద్వారా ఈ కార్యక్రమం కొన సాగించడం కలిసి వచ్చింది. ఇలా పట్టభద్రుల ఓటర్ల నమో దులో అత్యధికులు నమోదు చేయడం విశేషం. కాంగ్రెస్ తో పాటు సీపీఎం పార్టీ మద్దతు ఇవ్వడం, ముఖ్యంగా పట్టభ ద్రుల లో కీలకంగా పని చేసే విద్యార్థి సంఘాలు సైతం నరేం దర్ రెడ్డి కి మద్దతు పలుకుతు న్నాయి. అన్నిటికీ మించి పోటీ లో ముందు వరసలో ఉన్న అ భ్యర్థులు అందరూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాసులు కావ డంతో అందరి దృష్టి అత్యధి కంగా ఓటర్లు కరీంనగర్ లో ఓ టర్ల చీలిక ఎక్కువగా ఉంది. దీంతో ఆ తరువాత స్థానంలో ఉన్న నిజామాబాద్, మెదక్ జిల్లాలో ప్రచారంపై దృష్టి పెట్టా రు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పై అధిక నమ్మకం తో ఉన్నా రు. జిల్లాలో ని మాజీ మంత్రు లు, మాజీ ఎమ్మెల్యే లు బిఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారంతా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కు ఒక పట్టుదలతో ఉన్నారు. ఇవన్నీ కాంగ్రెస్ అభ్యర్థి నరేంద ర్ రెడ్డి కి లక్కీ ఛాన్స్ గా కలిసి వస్తున్నాయి.ఇదిలా ఉంటే బి జెపి అభ్యర్థి అంజిరెడ్డి బిజెపి నేతలపై, ఎంపీ, ఎమ్మెల్యేలు పై ఆధార పడడం సమస్యగా మా రింది. నిజామాబాద్ ఎంపీ, క రీంనగర్, ఆదిలాబాద్ , నిజా మాబాద్, మెదక్ ఎంపి లతో పాటు ఎమ్మెల్యే లపై ఎక్కువ ఆధారపడి పని చేస్తున్నారు. దీంతో ఓటర్లకు దగ్గర కావడం సమస్యగా మారింది. మరోవై పు విద్యార్థి సంఘాలు దూరం గా ఉన్నాయి. బిజెపి పార్టీ నేత లే చేసిన ఓటర్ నమోదు ప్రక్రి య తప్ప కొత్తగా చేర్చింది ఏ మి లేదు. మరోవైపు పట్టభద్రు లు చేర్చుకోవడ కంటే పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రధానం గా నమ్మి పని చేస్తున్నారు. దీం తో గ్రామ స్థాయి ఓటర్లను చేరు కోవడంలో విఫలం అవుతు న్నారు. మరోవైపు బిజెపి అధి నేత పిఎం నరేంద్ర మోడీ చరి ష్మా తో యువత ఓట్లతో బయ ట పడతమనే నమ్మకంతో ఉ న్నారు. కానీ చదువుకున్న పట్ట భద్రుల లైన యువత ఎటువై పు మొగ్గు చూపుతున్నారనే అనుమానాలు వ్యక్తం అవు తున్నాయి. దీనికి తోడు క మ్యూనిస్టు పార్టీలు బిజెపికి వ్యతిరేకంగా పని చేయడం కూడా సమస్యగా మారింది. అయితే ఇప్పటి వరకు ఓటర్ల ను చేరుకోవడంలో అభ్యర్థిగా దూరం ఉండటం, బిజెపి నేత లే అన్ని తామై చూడటంతో ఇతర పార్టీలకు చెందిన పట్టభ ద్రులు ఓటర్లు దూరం అవుతు న్నారని ప్రచారం కూడా ఉంది. మరోపక్క మైనారిటీ పట్టభద్ర ఓటర్లు బిజెపి కి దూరంగా ఉ న్నారు. నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ లోని క్రిష్టియన్, ముస్లిం మైనారిటీ ఓటర్లు బిజె పి కి దూరంగా ఉన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ పోటీలో లేకపో వడంతో బిజెపి కి ఒక సవాల్ గా మారింది. వీరిని చేరుకోవ డంలో బిజెపి అభ్యర్థి అయిన అంజిరెడ్డి విఫలం అవుతున్నా రు. ఇలా ఎక్కడిక్కడే అంజిరె డ్డి కి వ్యతిరేక గాలులు వీస్తు న్నాయి.బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ సైతం ఆ పార్టీ మద్దతుతో దూసుకు పోతు న్నారు. నాలుగు ఉమ్మడి జిల్లా లో ఉన్న బీఎస్పీ పార్టీ నేతలు, కార్యకర్తలతో పాటు ప్రసన్న హ రికృష్ణ చేసిన విద్య శిక్షణలో మార్పులు యువతను ఆకర్షి స్తున్నాయి. కొమురం భీం ఆసీ ఫాబాద్ జిల్లాలో– 6137,మంది పట్టభద్రులు, మంచిర్యాల్ జి ల్లాలో– 30921పట్టబద్రుల ఓ టర్లు ఉన్నారు. ఆద లాబాద్ జిల్లా లో– 14,935. నిర్మల్ – 17141, నిజామాబాద్ – 31, 574, కామారెడ్డి – 16410, జగి త్యాల్ – 35,281, పెద్దపల్లి – 31037, కరీంనగర్ – 71,545, రాజన్న సిరిసిల్లా – 22397, సం గారెడ్డి – 25,652, మెదక్ – 12 472, సిద్ది పేట్ – 32,589, హ న్మకొండ – 4585, జయశంకర్ భూపాలపల్లి – 2483 జిల్లాలో పట్టభ ద్రుల ఓటర్లు ఉన్నారు. పట్టభ ద్రుల ఎమ్మెల్సీ కి 3,82, 247 మంది చొప్పున ఓటు వేయనున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి పోయే కాలం వచ్చింది

**అదిలాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వ దాదాగిరి ఇంకో 5, 6 నెలలే అని, ఆ తరువాత తెలంగాణలో మీ ప్రభుత్వం ఉంటదో, ఊడతదో మీకే తెల్వదు. ఆ తరువాత అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలోకి వస్తే అడ్డగోలుగా వ్యవహరించిన వాళ్ల సంగతి చూస్తామని ఘాటు? వ్యాఖ్యలు చేశారు. మంచిర్యాల పట్టణంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు రఘు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పాల్గొన్నారు.ఫిబ్రవరి 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఉద్యోగులు, పట్టభద్రులు, టీచర్లంతా ఎదురు చూస్తున్నారు. ఏ సర్వే చూసినా 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలుపు ఖాయమని స్పష్టం చేస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం, భరోసా ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా బీజేపీ పోరాటాన్ని చూసిన, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, అరాచకాలను చూసి ప్రజలు బీజేపీకి మద్దతు తెలుపుతున్నారు. ఉద్యోగులందరికీ కేంద్ర ప్రభుత్వం రూ.12.75 లక్షల ట్యాక్స్ రిబేట్ మినహాయింపు ఇచ్చింది. 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా నిధులు కేటాయించి తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కృషి చేస్తోంది. కేంద్రంపై ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ కు నేను సవాల్ చేస్తున్నా… కేంద్ర నిధులపై



బహిరంగ చర్చకు సిద్ధమా? ఇది రెఫరెండంగా తీసుకుని ఎమ్మెల్సీ ఎన్నిలకు రావాలని కాంగ్రెస్ కు సవాల్ చేశారు బండి సంజయ్. కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి పరిస్థితి గందరగోళంగా మారింది. ఆయనకు ఏజెంట్లు లేరు. ప్రచారం చేసే నాయకులు లేరు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఆయనకు గెలిపించాలనే ఆలోచనే లేదు. చివరకు ఆయన సొంత కాలేజీ స్టాఫ్ ను పట్టుకుని తిరుగుతున్నడు. ఆయన గెలిస్తే ఉన్న ఉద్యోగాలు పోతాయోమోననే సొంత స్టాఫ్ భావిస్తోంది. మంచిర్యాలలో కొంత మంది దాదాగిరి చేస్తున్నరు. మహా అంటే 6 నెలలకంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉండే పరిస్థితి లేదు. అవినీతిని రాష్ట్ర ప్రభుత్వమే ప్రోత్సహిస్తోంది. సీఎం వ్యాఖ్యలే నిరూపిస్తున్నాయి. కమిషన్లకు కక్కుర్తి పడుతున్నరు. ఉద్యోగుల పీఆర్సీని అమలు చేయరు. డీఏలు ఇవ్వాలని అడిగితే పైసల్లేవంటున్నరు. ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్, గ్రాట్యుటీ పైసలు కూడా ఇయ్యకుండా సతాయిస్తున్నరు. ఆ డబ్బుల కోసం సచివాలయం చుట్టూ, మంత్రుల చుట్టూ తిరిగే దుస్తితి ఏర్పడింది. కానీ 15 శాతం కమిషన్లు ఇస్తే మాత్రం కాంట్రాక్టర్లకు అప్పటికప్పుడు బిల్లులు క్లియర్ చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి మాత్రమే ఉంది. 317 జీవోకు వ్యతిరేకంగా కొట్లాడింది, లాఠీదెబ్బలు తిన్నది, రక్తం చిందించింది, జైలుకు పోయింది మేం. ఆనాడు నా ఆఫీస్ లో నేను దీక్ష చేస్తుంటే… జేసీబీతో కూల్చి నన్ను అరెస్ట్ చేసి లోపలేయాలని పోలీసులను ఆదేశించిండు.. ఆనాడు మీరెటు పోయారు? పీఆర్టీయూ, ఎస్టీయూ, యూటీఎఫ్, డీటీఎఫ్ సహా ఏ ఒక్క సంఘమైనా బీజేపీకి అండగా నిలిచారా? టీచర్లకు మద్దతుగా పోరాడారా? ఆనాడు రేవంత్ రెడ్డిసహా ఎవరైనా మీ పక్షాన పోరాడారా? మీకోసం పోరాడింది బీజేపీ' అని బండి సంజయ్ అన్నారు.

# శ్రీశైలంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**కర్నూలు :** ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం, శక్తిపీఠమైన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఉత్సవాలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు.. అంటే మొత్తం 11 రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ వేడుకల కోసం ఆలయ యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. శ్రీశైలం ఆలయం రంగురంగుల విద్యుత్ దీపాలతో పెయింటింగ్‌లతో సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ను తిలకించేందుకు భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సైతం లక్షలాదిగా పాదయాత్ర చేస్తూ నల్లమల కొండలు దాటుకుని శ్రీశైలం తరలివస్తారు. శ్రీశైలం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీరు, వసతి, వైద్యం, శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు.. మినరల్ వాటర్ ప్లాంట్లు, ప్రసాదం తదితర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేశారు.ముఖ్యంగా శ్రీస్వామివారి దర్శనానికి భక్తులు ఐదురోజుల ముందు నుంచే పాదయాత్రతో శ్రీశైలం తరలివస్తారు. వారికోసం శ్రీశైలానికి 10 కిలోమీటర్ల దూరంలోని కైలాశద్వారం, భీమునికొలను, హటకేశ్వరం మెట్ల మార్గంలో వచ్చే భక్తులు సేద తీరేందుకు భారీ షెడ్లు నిర్మించారు. తాగేందుకు మంచినీటి ట్యాంకర్లను సిద్ధం చేశారు. పాదయాత్రతో వచ్చే భక్తుల కోసం మట్టి రోడ్లను మరమ్మత్తులు చేసి రోడ్డుపొడువున గ్రావల్ పోసి ట్రాక్టర్లతో చదును చేయించారు. పలుసార్లు భక్తులు పాదయాత్రగా నడిచి వచ్చే బైర్లుటి, నాగులుటి వెంకటాపురం కైలాసద్వారం, భీముని కొలనను ఈవో శ్రీనివాసరావు అధికారులతో స్వయంగా వెళ్లి పర్యవేక్షించారు. శ్రీశైలం వచ్చిన భక్తులకు శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు.. అలాగే చంటి బిడ్డ తల్లులకు, వయవృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. అలానే క్యూ లైన్ లో దర్శనానికి వెళ్లే భక్తులకు దేవస్థానం ఈ సంవత్సరం 300 ఎత్రీ వాటర్ బాటిల్ ని కూడా అందజేయనుంది. వాటితో పాటు అల్పాహారం పాలు బిస్కెట్లు అందించనున్నారు. దీంతోపాటు ఈ సంవత్సరం భక్తులకు 24 తేదీ నుంచి 27వ తేదీ వరకు ఉచితంగా లడ్డును ఇవ్వనున్నట్లు యువ శ్రీనివాసరావు తెలిపారు.ఉత్సవాలలో రోజుకు కోటి 35 లక్షల లీటర్ల నీటిని



భక్తులు కు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. టూరిస్ట్ బస్టాండు, శివదీక్ష శిబిరాలు, ఆలయ ముందు భాగంలో భక్తులు విశ్రాంతి కోసం భారీ షేడ్లు, షామియానలు ఏర్పాటు చేసారు. పలు చోట్ల వైద్య శిబిరాలు, ఆలయ పరిసరాలలో అంబులెన్స్ లు కూడా అందుబాటులో ఉంచుతామని ఆలయ ఈవో శ్రీనివాసరావు అన్నారు. ఇందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం చేపట్టవలసిన పనులపై ఇప్పటికే రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి అనగాని సత్యప్రసాద్ అనిత బీసీ జనార్దన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బృందం పర్యటించి దేవస్థానం జిల్లా అధికారులకు సలహాలు సూచనలు చేశారు. అలానే జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ ఆది రాజ్ సింగ్ రాణా, ఆలయ ఈవో శ్రీనివాసరావు సంయుక్తంగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సుమారు 8 లక్షల పైన 11 రోజులపాటు భక్తులు వస్తారని ఈవో శ్రీనివాసరావు అంచనా వేశారు. అందులో భాగంగా నేటి నుంచి 1 వరకు ఆర్జిత సేవలు నిలుపుదల చేసి భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనానికి అనుమతిస్తున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. జ్యోతిర్ముడి కలిగిన శివస్వాములకు మాత్రమే రేపటి నుండి మార్చి 23 వరకు ఉచిత స్పర్శదర్శనం కల్పిస్తున్నామని అలానే మలధారణ కలిగిన శివస్వాములకు చంద్రావతీ కల్యాణ మండపం ద్వారా ప్రత్యేక దర్శన క్యూలైన్ ఏర్పాటు చేశామననారు. ముఖ్యంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా క్షేత్ర పరిధిలో పలు చోట్ల 39 ఎకరాలలో వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. శివరాత్రికి విచ్చేసే భక్తులకు 35 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచడంతోపాటు పలుచోట్ల లడ్డు కౌంటర్లను ఏర్పాటు చేశారు.. పాతాళగంగలో గంగ మెట్ల వద్ద అలానే రాజుల సత్రం వద్ద భక్తుల స్నానానికి షవర్లను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. పార్కింగ్ ప్రదేశాల నుంచి ఆలయానికి వసతి గృహాలకు భక్తులు వెళ్ళడానికి ఇబ్బందులు లేకుండా 10 ఉచిత బస్సులను ఏర్పాటు చేశారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ

## రావులపల్లి లో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

– చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి
– ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి



చేవెళ్ల ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):

చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతిని చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పురవీధుల మీదుగా జై భవాని వీర శివాజీ అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… 1630, ఫిబ్రవరి 19న శివాజీ జన్మించారని తెలిపారు. మొఘలుల బారి నుంచి మరాఠా సామ్రాజ్యాన్ని కాపాడటంలో శివాజీ మహరాజ్ విజయాన్ని సాధించారని అన్నారు. ఔరంగజేబును ముప్పతిప్పలు పెట్టి.. తన చివరి శ్వాసవరకూ మొఘల్ సైన్యాలను తరిమికొట్టి ఆయన ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివాజీ యువసేన సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శంబీపూర్ లో శివాజీ విగ్రహం ఊరేగింపు

మల్లంపేట్, ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి):



దుండిగల్ మున్సిపాలిటీ పరిది లో గల 26వ వార్డ్ అయిన శంబీపూర్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం రోజున సాయంత్రం శంబీపూర్ బస్టాండ్ చౌరస్తా నుంచి శంబీపూర్ శివాజీ ఫౌండేషన్ క్యాసారం శ్రీనివాస్ బిజెపి లీడర్ ఆధ్వర్యం లో ముందుగా శివాజీ విగ్రహానికి పూలదండ వేసి,కొబ్బరికాయ కొట్టి నివాళులు అర్పించారు.ఆ తర్వాత హనుమాన్ చాలీసా పారాయణము చేసి శంబీపూర్ లో మరియు మహేశ్వరం లో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు లో రామలక్ష్మణ జానకి ,జై బోలో హనుమాన్ కి , జై శ్రీరామ్ అంటూ డీజే సౌండ్ తో భక్తి పాటలతో డ్యాన్స్ చేస్తూ శంబీ పూర్ వార్డ్ మారు మ్రోగింది. ఈ ఊరేగింపు లో కె.మల్లేష్,రాజు,గణేష్,సోనుముదిరాజ్,శ్రీశైలం,ప్రవీణ్ రెడ్డి మరియు హిందూ సంగాల నాయకులు , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలి

బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి

కుర్మిద్దలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



యాచారం, జనవరి 19 (ప్రజాజ్యోతి):

చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకల్ని బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. శివాజీ జయంతి సందర్భంగా బుధవారం కురుమిద్దలో బిజెపి నాయకులు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి మాట్లాడారు. ధీరత్వానికి, వీరత్వానికి ప్రతీక శివాజీ అంటూ కొనియాడారు. దేశం గర్వించదగ్గ చరిత్ర సృష్టించిన వీరుడు, ధీరుడు శివాజీ అన్నారు. శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు

**హైదరాబాద్ :** రాజకీయంగా వ్యూహాత్మకంగా మౌనంలో ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇవాళ ఏం మాట్లడనున్నారన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. బుధవారం తెలంగాణ భవన్ లో ఆ పార్టీ విస్తృత స్థాయి సమావేశం కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ఏం చేయనుంది. పార్టీ శ్రేణులకు కేసీఆర్ ఏం చెప్పనున్నారు అన్న ఉత్కంఠ రాజకీయ వర్గాల్లోను, బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లోను నెలకొంది. పార్టీ రాష్ట్ర కార్యవర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జులు, జిల్లా అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులుఈ సమావేశంలో పాల్గొన్నారు.సాధారణ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ పార్టీ శ్రేణులతోను, ముఖ్య నేతలతోను కొంత వరకు ఓటమిపై సమీక్ష జరిపారు. ఆ తర్వాత తన ఇంటికి వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. గత బడ్జెట్ సమావేశాల్లో తొలి రోజు పాల్గొన్న కేసీఆర్ ఆ తర్వాత రాజకీయ మౌన వ్రతంలో ఉన్నారు. ఇటీవలే తనను కలిసి పార్టీ కార్యకర్తల సమావేశంలో తాను కొడితే దెబ్బ మాములుగా ఉండదు, చాలా గట్టిగా ఉంటుందని కాంగ్రెస్ సర్కార్ ను, సీఎం రేవంత్ రెడ్డిని కేసీఆర్ హెచ్చరించారు.ఇక పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్ రావు ప్రభుత్వ హామీల అమలుపైన, పార్టీ నేతల అరెస్టులపైన కొన్ని కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీలో మరో కీలక నేత కవిత బీసీ సమస్యలు, రిజర్వేషన్లపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి పార్టీ కార్యకర్తల్లో కొంత చర్చ జరిగేలా చేశారు

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలు



**మక్తల్**

మొదటి బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జ్యోతిరావు పూలే బీసీ సంఘం,అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి వివిధ సంఘాల,పార్టీల నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు పొలప్ప మాట్లాడుతూ మనువాద సంస్కృతిని సవాలు చేస్తూ రాజ్యాధికారాన్ని చేపట్టడని,పరిపాలనలో సైతం రైతులకు పంట రుణాలను ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టి రైతుల శిరోదార్యంలో మణి కిరటంగా పేరు తెచ్చుకున్నాడు అని కొనియాడారు. జ్యోతిరావు పూలే బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణ్ మాట్లాడుతూ తన సైన్యమలో 70 శాతానికి పైగా ఈ దేశ ముస్లిం సైనికులను నియమించుకుని, ఢిల్లీ మొగులులపై వీరోచిత పోరాటాలు చేసి మరాఠ యోధుడిగా కీర్తి గడించి, మొదటి బహుజన చక్రవర్తిగా రాజ్యాధికారం చేపట్టాడని పాలనలో సైతం ఇతర మతాల వారికి ప్రార్థన మందిరాలను కట్టించడం గాని,అన్ని మతాల వారిని సమానంగా చూడటం గాని ఇలా తనకున్న గొప్ప లౌకిక నీతిని సైతం మనువాదులు కించపరుస్తున్నారని కాబట్టి బహుజన బిడ్డలు పూలే, అంబేద్కర్ దృక్కోణం నుండి శివాజీ మహారాజ్ వాస్తవ చరిత్రను అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు.

తర్వాత మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి మాట్లాడుతూ మొగలాయిలకు వ్యతిరేకంగా పోరాడి ఎంతోమందిని మట్టి కర్పించిన చత్రపతి శివాజీ మహారాజ్ గారు ఒక శూద్రుడు అయినందుకే ఆనాటి మనువాద బ్రహ్మణులు ఆయన పట్టాభిషేకాన్ని నిరాకరించి,ఘోరంగా అవమానించారన్నారు. ఆయన పరిపాలన దక్షతను,కీర్తి ప్రతిష్టలను జీర్ణించుకోలేకనే హత్య చేసి ఆయన చరిత్రను మరుగున పడేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.కానీ బహుజన మేధావి అయిన మహాత్మ జ్యోతిబాపూలే 1870 సంవత్సరంలో మొదటిసారిగా చత్రపతి శివాజీ మహారాజ్ సమాధిని కనుగొని,ఆయన జన్మదినాన్ని ఊరు,వాడలలో పాటలతో, నాటకాలతో 21 రోజుల పాటు జయంతి ఉత్సవాలను ప్రారంభించాడని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పులే బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, జ్యోతిరావు పూలే బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు రఘు గుంటి, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు సలహాదారులు పోలప్ప. కె ఎన్ పి ఎస్ జిల్లా నాయకులు విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి నారాయణ, మాజీ కౌన్సిలర్ మొగులప్ప,ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ ప్రెసిడెంట్ అఫ్రోజ్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు వాకిటి భాస్కర్,అంబేద్కర్ యువజన సంఘం, ఉప్పరపల్లి అధ్యక్షులు బాల కృష్ణయ్య, జ్యోతిరావు పూలే సంఘం నాయకులు ఆంజనేయులు,బాల్ రాజ్, బి.ఎస్.పి నియోజకవర్గ ఇన్చార్జి పాలెం వెంకటయ్య, టీఎమ్మార్పీఎస్ నాయకులు బొప్పల్లి వెంకటేష్,టీఎస్ఎమ్మార్పీఎస్ కృష్ణయ్య,అంబేద్కర్ యువజన సంఘం,మక్తల్ కోశాధికారి త్రిమూర్తి,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కర్రెమ్ లింగప్ప,తేజ,అక్షయ్,తల్వార్ నరేష్,కట్టెం సురేష్, రాకేష్,జుట్ల అక్షయ్,కట్టెం రమేష్, పుట్ట ఉదయ్,నాని,జగ్గలి రాజు,అనిల్, కర్రెమ్ మంజయ్య,కోరి డి.జె నవీన్,డోగి అజయ్,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం బడ్జెట్ మేడిపండు లాంటిది

# సిపిఎం ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులు దహనం




**అలంపూర్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మేడిపండు లాంటిదని, బలహీన వర్గాల కోసం కేటాయింపులు లేవని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.రాజు, జికే.ఈదన్న విమర్శించారు.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని తెలిపారు. బుధవారం అల్లంపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి 50.66 లక్షల కోట్లతో కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిందని, అందులో ప్రజల కొనుగోలు శక్తి పెంచడానికి ఎలాంటి కేటాయింపులు లేవని అన్నారు. నిత్యవసర ధరలు పెరగడంతో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందన్నారు. రైతుల పంట రుణాలు మాఫీ చేయడం కోసం బడ్జెట్లో నిధులు కేటాయించలేదని విమర్శించారు. దేశంలో 40 కోట్ల మంది ఉపాధి కూలీలు ఉన్నారని, వారికి బడ్జెట్ లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సవరించి కార్మిక రైతు ప్రజల అనుకూల బడ్జెట్ గా మార్చాలని, లేనిచో ప్రజల తరపున పోరాడుతామని హెచ్చరించారు. కార్పొరేట్ శక్తుల నుండి పన్నులు వసూలు చేయాలని, ధనవంతులకు ఇచ్చే రాయితీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈనెల 23న ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలో కార్మిక ప్రజావ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ జిల్లా సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఉన్న కార్మికులు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా సదస్సుకు ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట రాములు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. జిల్లా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను అంబేద్కర్ విగ్రహం ముందు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ టౌన్ కార్యదర్శి వెంకటస్వామి, నరసింహ, ఆశన్న, ఆలీ అక్బర్, మాలిక్ భాష, జయన్న, నూర్ అహ్మద్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఆర్థిక లావదేలు ప్రారంభం చిన్నంబావి



**వనపర్తి**

చిన్నంబావి మండల కేంద్రంలో ఎస్ బి ఐ బ్యాంక్ బ్రాంచ్ డీజీఎం వినోద్ సింహ ప్రారంభించడం జరిగింది. చిన్నంబావి మండల ప్రజల చిరకాల కోరిక బ్యాంకు కొత్తగా ఏర్పడిన చిన్నంబావి మండల కేంద్రానికి బ్యాంకు వసతి లేక మండల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు సు దూర ప్రాంతాలకు వెళ్లి లావాదేవీలు ఉపయోగించుకునేవారు నేడు మండల కేంద్రానికి బ్యాంకు రావడంతో మండల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. బ్యాంకు మేనేజర్ ఆలీ భాష మాట్లాడుతూ రేపటినుండి ప్రజలు బ్యాంకు సేవలు ఉపయోగించుకోవాలని ఉచితంగా బ్యాంక్ అకౌంట్ ప్రారంభిస్తామని త్వరలోనే అగ్రికల్చర్ లోన్ స్మాల్ లోన్. గోల్డ్ లోన్ .ఇతర లోన్ లు అందిస్తామని మేనేజర్ తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మాజీ జడ్పిటిసి వెంకట్రావమ్మ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు అనేక గ్రామాల రైతులు ప్రజలు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## కాలినడకతో శ్రీశైల యాత్రకు బయలుదేరిన శివయ్య భక్తులు



కృష్ణ మండల పరిధిలోని మురహరి దొడ్డి లో శ్రీశైలానికి కాళీ నడకతో పాదయాత్ర చేస్తున్న , మల్లయ్య భక్తులు ప్రతి ఏటా కాలినడకతో శ్రీశైలం మల్లికార్జున కు పాదయాత్ర తోనే స్వామిని దర్శించుకోవడానికి వెళ్తున్నారు. ఆ భక్తుల గొంతులో నుంచి ఒకటే మంత్రం ఓం నమః శివాయ అంటూ శివుని ధ్యానిస్తూ శ్రీశైల శిఖరాన్ని చేరుకుంటామన్నారు. ఆ శివుని ధ్యానిస్తే మాకు ఎలాంటి బాధలు లేకుండా ఉంటావని ఆ భక్తులు ఇతర భక్తులకు తెలియజేస్తూ, రండి మాలో ఐ కం కండి కలిసికట్టుగా వెళ్దాం అంటూ ఆ భక్తులు గ్రామస్తులకు తెలియజేశారు. ఏటేటా ఏటేటా వచ్చే శివరాత్రి పండుగకు కాలినడకతో ఆ స్వామిని దర్శించుకుంటే ఎంతో పుణ్యం అంటూ, ఆ శివ స్వాములు, పాటలు పాడుతూ భజనతో ముందుకు సాగారు. ఓం నమః శివాయ అంటూ జయ మంగళం, శివ మంగళం,శివ అంటూ నామాన్ని తలుస్తూ ముందుకు సాగిపోతున్న, శివయ్య భక్తులు.

## సనాతన ధర్మ పరిరక్షకుడు ఛత్రపతి శివాజీ

**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**





ఛత్రపతి శివాజీ సనాతన ధర్మ పరిరక్షకుడని, గెరిలా యోధుడని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.బుధవారం తాడూరు మండల పరిధిలోని ఐతోల్ గ్రామంలో మహారాజ్ చత్రపతి శివాజీ 395 జన్మదిన సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి,కల్కి సినిమా దర్శకుడు నాగ్అశ్విన్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చత్రపతి శివాజీ విగ్రహం ధాతలుగా గ్రామ యువత ముందుకు రావడం సంతోషకరం గా ఉందని,ఇలాగే ప్రతి గ్రామంలో యువత గ్రామ అభివృద్ధిలో భాగం కావాలని అన్నారు.సనాతన ధర్మ పరిరక్షకుడు హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ గెరెలా యోధుడని, సనాతన ధర్మ పరిరక్షకడని,సర్వ మానవాళి దిక్సూచి అని కొనియాడారు.హిందూ సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుకోనేందుకు యువత ముందుకు రావాలని అన్నారు.అనంతరం మంతటి చౌరస్తాలో ఛత్రపతి శివాజీ నూతన విగ్రహ ఆవిష్కరణ శంకుస్థాపన లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి,కొండా నాగేష్,పాపి రెడ్డి,శివాజీ యూత్ సభ్యులు,సింగిరెడ్డి ఇందుమతి,నర్సింహా రెడ్డి, కృష్ణారెడ్డి,వెంకట్ రెడ్డి,అఖిల్ రెడ్డి,హుస్సేన్, భూపతిరెడ్డి,రమేష్ గౌడ్,సత్తవరం అఖిల్ రెడ్డి,చందు,హబీబ్,హేమంత్ గౌడ్ పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ మక్తల్ ప్రఖండ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ**



**మక్తల్**

కోట్లాది భారతీయులకు స్ఫూర్తి.. మరాఠా యోధుడు భారతమాత ముద్దుబిడ్డ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ మక్తల్ ప్రఖండ ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత వాసులు ఎదురు చూస్తున్న శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు చత్రపతి శివాజీ మార్గ్ వివేకానంద చౌరస్తా నందు భూమి పూజ నిర్వహించడం జరిగింది. ముందుగా 395 చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ మక్తల్ ప్రఖండ ఆధ్వర్యంలో వందలాదిమంది యువకులు పట్టణ పురవీధుల గుండా చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటంతో జై భవాని వీర శివాజీ అంటూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ చిన్నతనం ఆరేండ్ల వయసులో గోమాతను కసాయిలు తీసుకొని వెళ్తుంటే అరచేత కత్తి పట్టి కసాయి చెయి నరికిన హిందుత్వ వాది తల్లి జీజాబై సమర్థ రామదాసు ఆధ్వర్యంలో స్త్రీల రక్షణకై హిందూ ధర్మ పరిరక్షణకై ఉద్భవించిన మహానుభావుడు అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు,పాలు,బ్రెడ్డులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహ కార్యదర్శి భీమ్ రెడ్డి,ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్,బజరంగ్ దళ్ పాలమూరు జిల్లా సప్తయిక్ మిలన్ సంయోజక్ భీమేష్, ప్రఖండ సంయోజక్ రాహుల్,పట్టణ ప్రముక్ మూర్తి,సాహ ప్రముక్ రామాంజనేయులు,గోరక్ష ప్రముక్ నాగరాజు,బీజేవైఎం మక్తల్ టౌన్ ప్రెసిడెంట్ పీకే నరసింహ,పూల శ్రీను,అక్షయ్,నవీన్,శివ,రాము, అనంపల్లి రమేష్,వంశీ, వినయ్,చరణ్,రామకృష్ణ,అరుణ్,నరేష్,లచ్చి, నరసింహ,రాము,హరీష్,శ్రీను,అంజి,మణికంఠ, పవన్ బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

**మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**

**మక్తల్**



నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 21వ తేదీ శుక్రవారం రోజు సీఎం రేవంత్ రెడ్డి గారి పర్యటనకు మక్తల్ నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కోరారు. శుక్రవారం మధ్యాహ్నం 1గంటలకు సీఎం రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా కేంద్రానికి చేరుకుంటారని,మెడికల్ కాలేజీ ఆవరణలో నూతనంగా చేపట్టిన 100 పడకల మెడికల్ కాలేజీ, ఎంసీహెచ్ విభాగం (తల్లీబిడ్డల కేంద్రం)తోపాటు నర్సింగ్ కళాశాల, ఇతర అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పూర్తిగా మహిళల ఆధ్వర్యంలో నడపనున్న పెట్రోల్ బంక్ ను ప్రారంభించడం, జిల్లా మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అనంతరం జరిగే పబ్లిక్ మీటింగ్ లో సీఎం రేవంత్ రెడ్డి ఇన్ చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ,ఉమ్మడి మహబూబ్ నగర్ శాసనసభ్యులు అందరూ పాల్గొంటారని, పెద్ద ఎత్తున మక్తల్ నియోజకవర్గం నుంచి సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం





**రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డా. మదన్మోహనరెడ్డి**

**రక్తదానం ప్రాణదానం.ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు**

నారాయణపేట

అఖండ హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను నేటి యువత కొనసాగించాలని చత్రపతి శివాజీకి ఘనంగా పూలమాలలు వేసి యువ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా డా.మదన్మోహన్ రెడ్డి మరియు యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ శివాజీ యొక్క గొప్పతనాన్ని యువకులకు తెలిపారు,ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అలాగే బ్లడ్ డొనేషన్ పై అవగాహన కల్పించి యువతకు సందేశం ఇచ్చారు, యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ రక్తదానం చేయడానికి యువకులు పెద్ద మొత్తంలో హాజరవ్వడం చాలా సంతోషమని క్యాంప్ లో 50 యూనిట్స్ బ్లడ్ సేకరించామని తెలిపి,నారాయణపేట జిల్లా యువకుల్ని ప్రత్యేకంగా అభినందించారు. రక్తదానం ప్రాణదానం అని, ప్రతినిత్యం ఎంతోమంది గర్భిణీ స్త్రీలు రక్త హీనత కల్గిన వ్యక్తులు,డయాలసిస్,క్యాన్సర్,తల సేమియా, డెంగ్యూలాంటి పేషెంట్లు బ్లడ్ దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారు.యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు డాక్టర్ మదన్మోహన్ రెడ్డి,యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, ఫౌండేషన్ జిల్లా ప్రెసిడెంట్ ప్రవీణ్, డైరెక్టర్ గణేష్,వెంకటేష్, హరికృష్ణ,రాంప్రసాద్, కాశీనాథ్,రవి,మణి వర్ధన్,యువకులు మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు

## మిరప క్వింటాల్ కు రూ.25000 ఇవ్వాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఈదన్న**

అలంపూర్



జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన ఎండుమిర్చి పంటకు క్వింటాల్ రూ.25 మద్దతు ధరను కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే.ఈదన్న డిమాండ్ చేశారు. అలంపూర్ మండలం సింగవరం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బి.నరసింహతో కలిసి రైతులతో ఆయన బుధవారం మాట్లాడారు. ఒక ఎకరాకు లక్ష రూపాయల వరకు పెట్టుబడి ఖర్చులు కాగా ఎకరం పంట మొత్తం అమ్మిన లక్ష రూపాయలు రావడం లేదని అన్నారు.బహిరంగ మార్కెట్లో ధర కేవలం పది నుంచి 12 వేల రూపాయలు మాత్రమే పలుకుతుందని, ప్రైవేట్ వ్యాపారుల చేతిలో దగా పడుతున్న రైతుకు మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల పై ఉన్న ప్రేమ పంటలు పండించే రైతులపై లేదని వారు విమర్శించారు. రైతు లేని రాజ్యాన్ని ఊహించలేమని, తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మిరపబోర్డును ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పించాలన్నారు. కార్యక్రమంలో రైతులు పి.రజాక్ ,టి.గోపాల్ ,బి.చిన్న ఈరన్న,బాబు సాబ్,మహమ్మద్, నరసింహులు తదితర రైతులు పాల్గొన్నారు.

## రాయి కోడ్ లో ఘనంగా బహుజన చక్రవర్తి

**చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలులి**

నర్వ



నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధి లోని రాయికోడ్ గ్రామంలో బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజి మహారాజ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ 398వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. తదుపరి శివాజీ మహారాజ్ చిత్రపటానికి అభిషేకం చేసి పూలమాలలు నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో పలువురు మాట్లాడుతూ శివాజీ చరిత్రను తెలిపారు.శివాజీ మహారాజ్ చరిత్రను, వాస్తవాలను సమాజానికి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.శివాజీ మహారాజ్ లాంటి మహనీయుల మార్గంలో నడుస్తూ బహుజన సమ సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి,కే ఎ న్ స్వామి ,నారాయణ రెడ్డి, ఆంజనేయులు గౌడ్,సత్యా రెడ్డి,గొల్ల మల్లేష్,ముఖ్య అతితులు మరికల్ ఖండా రవి,ఉపాధ్యాయులు రఘు వర్మ గౌడ్ అంబేద్కర్ యువజన స్కంఘం గ్రామ అధ్యక్షుడు మల్లన్ కోటి శంకర్,మాజీ కధ్యక్షుడు కే శ్రీనివాసులు,యన్ వెంకటేష్,శేఖర్ యాదవ్,పి అంజి,ఘని,ఖాజా,శివాజీ కమిటీ స్కభ్యులు కృష్ణయ్య,పి రవి,జి భీమేష్,నర్సన్ గౌడ్,వెంకటేష్ గౌడ్,ఫషియొద్దీన్, సందీప్ ఇతర యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలను పరిశీలించిన కమిషనర్ అఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్

నారాయణపేట





నారాయణపేట జిల్లా మండలంలోని అప్పక్ పల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలను బుధవారం కమిషనర్ అఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మరియు జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ ఎచ్ ఎమ్ ఆర్.వి.కర్ణన్ ఐ ఏ ఎస్ పరిశీలించారు. ఈ నెల 21 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట పర్యటన సందర్భంగా బుధవారం నారాయణ పేటకు వచ్చిన ఆయన అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కళాశాల ను పరిశీలించి, సీఎం పర్యటన నేపథ్యంలో కళాశాలలో జరిగే ప్రారంభోత్సవాలు శంకుస్థాపనల గురించి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో చర్చించారు. అనంతరం కలెక్టర్ తో కలిసి నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని, పాత బస్టాండ్ లోని ప్రభుత్వ చిన్నపిల్లల ఆసుపత్రిని సందర్శించి ఆయా ఆసుపత్రులలో రోగులకు అందిస్తున్న సేవల గురించి వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## కులాంతర వివాహము చేసుకున్న జంటకు రెండు లక్షల యాబై వేలు ప్రోత్సాహక బహుమతి అందజేత



నారాయణపేట జిల్లా

నారాయణపేట జిల్లా లోకుర్తి గ్రామానికి చెందిన అనిల్ మరియు మమత కులాంతర వివాహం చేసుకుని పోత్సాహమతి కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు అతడు కొత్సాహక బహుమతి మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపదనలు పంపగా వారికి రు.2.50 రెండు లక్షలయాబై వేల రుపాయల ప్రోత్సాహక ప్రోత్సాహక బహుమతిమంజూరి కాగా అట్టి చెక్కును అబ్దిదారులకు నారాయణ పేట శాసన సభ్యురాలు డా.పర్ణిక రెడ్డి గారి చేతుల మీదుగా అందజేయడంజరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి తెలిపారు పెట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ శివారెడ్డి మాజీ చైర్మన్ నాగరాజు డైరెక్టర్ బోయశరణప్పతో పాటుగా జిల్లా కార్యాలయ సిబ్బంది పూజారి నర్సింహులు వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మ పరిరక్షకుడు చత్రపతి శివాజీ

**బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్**

**ఘనంగా చత్రపతి శివాజీ 395 జన్మదిన వేడుకలు**



కల్వకుర్తి

సనాతన ధర్మ పరిరక్షకుడు చత్రపతి శివాజీ అని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్ అన్నారు. శుక్రవారంకల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు చత్రపతి శివాజీ సనాతన ధర్మ పరిరక్షకుడు హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ గేరెల్లా యోధుడని సనాతన ధర్మ పరిరక్షకుడని సర్వ మానవాళి దిక్సూచి అని కొనియాడారు హిందూ సాంప్రదాయాలను సాంస్కృతిని కాపాడుకునేందుకే యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంద రాజిరెడ్డి, తోటపల్లి గ్రామ బూతు అధ్యక్షులు పీ లింగారెడ్డి, రమణ గౌడ్, కే శ్రీను, యాదయ్య, భాస్కర్, బందిగయ్య, రమేష్, రాఘవేందర్, బాలకృష్ణ, సురేందర్, అనిల్, చరణ్, శివ, రజక మల్లేష్, హరి శంకర్ గౌడ్, అంజి యాదవ్, శివాజీ అభిమానులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

అడ్డాకుల



చత్రపతి శివాజీ జయంతి వేడుకలను బుధవారం సాయంత్రం అడ్డాకుల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ చిత్రపటాన్ని ట్రాక్టర్ పై ఊరేగించి గ్రామంలోని అన్ని వార్డులలో ఊరేగించారు. యువకులు నృత్యాలు చేస్తూ శివాజీ జయంతి వేడుకలను సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి



గద్వాల

ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు.గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్,సురేష్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధితుడు ఎల్లప్ప ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



నారాయణపేట



నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, బాధితుడు ఎల్లాప్ప కుటుంబాన్ని పరామర్శించారు.మీడియా సమావేశం నిర్వహించి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నా అరాచకాలను మానుకోవాలని విమర్శించారు. బాధితుడు అల్లిపురం గ్రామానికి చెందిన ఎల్లప్పను పోలీసులు కొట్టడం చాలా బాధాకరమని ఉన్నారు ఎల్లాప్పను ను కొట్టిన ఎస్సై,సీఐ, మరియు అల్లిపూర్ గ్రామం మాజీ సర్పంచ్ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు మూడు రోజుల్లో వారిపై చర్యలు తీసుకోకుంటే మద్దూర్ మండల బందుకు పిలుపునిస్తానని డిమాండ్ చేశారు. అదేవిధంగా మద్దూరు మండల ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ముది రాజులపై దాడులు చేయడం సరికాదన్నారు.దాడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.చర్య తీసుకోని ఎడల మద్దూరు మండల ముదిరాజ్ సంఘాలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,మద్దూరు మండల అధ్యక్షులు వంచర్ల గోపాల్,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎండి.సలీం,మహిపాల్ గౌడ్,నెల్లి రాములు,సాయిలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్,ఎమ్మెల్యే,ఎస్పీ



నారాయణపేట

రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 21 న నారాయణపేట మండలం అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కళాశాల లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయడానికి వస్తున్న సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, నారాయణ పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి,జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. సింగారం చౌరస్తాలో నూతన పెట్రోల్ బంక్ ను, హెలిప్యాడ్ స్థలాన్ని,అప్పక్ పల్లి వద్ద సభా స్థలాన్ని పరిశీలించారు. ఆయా స్థలాల్లో పనులు చేయిస్తున్న అధికారులకు కలెక్టర్, ఎమ్మెల్యే,ఎస్పీ సలహాలు, సూచనలు ఇచ్చారు.సభా స్థలి వద్ద 12 స్టాళ్లను ఏర్పాటు చేసే విషయమై వారు చర్చించారు. వేదిక కు ఎటువైపు స్టాళ్లను ఏర్పాటు చేయాలనేది వేదిక స్తలాన్నిబట్టి నిర్ణయం తీసుకుందామన్నారు. సీఎం పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని వారు అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మెడికల్ కళాశాల కు వెళ్ళి అక్కడ ఏర్పాటు చేసే శిలా ఫలకాల గురించి ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ తో అక్కడి ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల,ఆర్డీవో రామచందర్ నాయక్, గ్రంథాలయ సంస్థల వార్ల విజయకుమార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, డిసిసి అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి,ఆర్ అండ్ బీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

రేగోడ్

ఛత్రపతి శివాజీ మహరాజ్ 395 వ జయంతిని పురస్కరించుకోని రేగోడు మండలంతో పాటు పలు గ్రామాలలో బుధవారం విశ్వహింద్ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ శోభాయాత్ర విజయవంతంగా కొనసాగింది.శివాజీ చౌక్ చౌరస్తా నుంచి గ్రామంలోని పురవీధుల గుండా గాంధీ విగ్రహం వరకు భారీగా యువకులు శోభాయత్ర నిర్వహించారు.ఈ సందర్భగా పట్లల్ల మహేష్ పంతులు మాజీ బిజెపి అధ్యక్షులు సతీష్ గౌడ్, వీరన్న మట్లాడుతూ.. మొగల్ పరిపాలనలో హిందువుల పట్ల నిరంకుశంగా మత మార్పిడి కొనసాగుతున్న సందర్భంగా హిందూ సామ్రాజ్య విస్తరణపై ఛత్రపతి శివాజీ చూపిన చోరువతో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుందన్నారు. తన తల్లి జీజీయ బాయి స్ఫూర్తితో హిందువుల ఐక్యత, విస్తరణ కోసం భీకరమైన యుద్ధాలు చేసి ముస్లింల రాజుల నుంచి హిందువులను కాపాడిన ఘనత శివాజీదే అన్నారు. ప్రస్తుతం దేశంలో ఉగ్రవాదం పెరిగిపోవడానికి దేశంలోని రాజకీయ పార్టీలలో ఐక్యత లేకపోవడమేనన్నారు. హిందూవులు శాంతి కాముకులని,శాంతి, సహనంతో ఉండటంతోనే పరాయి దేశస్థులు పెట్రేగిపోతున్నారని అన్నారు. పాకిస్థాన్ లాంటి దేశాలను ఉపేక్షిస్తే మన దేశానికే ప్రమాదమన్నారు. దేశంలో అక్రమంగా నివాసం ఉంటున్న విదేశియుల పట్ల మోదీ ప్రభుత్వం సీఎఎ, ఎన్పీఆర్, లాంటి నిబంధనలతో ముందుకు వచ్చిన తరుణంలో దేశంలోని కుహనలౌకిక వాదులు వ్యతిరేకించడం దేశ భద్రతకు ముప్పుగా పరిణ మిస్తుందన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే



అగ్రగామిగా ఉంచలనే లక్ష్యంతో ప్రభుత్వం చేస్తున్న కృషికి దేశ పౌరు లందరూ మద్దతు ఇవ్వాలని అన్నారు.ప్రతి పౌరుడు ముందుగా దేశ భద్రతకు పాటు పడుతూ దేశ హితం కోసం ముందు కెళ్లాలన్నారు. యువత చెడు మార్గంలో కాకుండా హిందూ సమాజం ఉద్ధరణ కోసంపాటుపడుతూ,సంస్కృతి సాంప్రాదాయాలను గౌరవించాలని అన్నారు. రేగోడు ఏఎస్ఐ మల్లయ్య సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం భవాని మందిరం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాములు, చెన్నయ్య గారి చక్రపాణి, ఉపేందర్,సురేష్, శివ, వెన్నెల రాజు, పల్లె సాయి, దోసపల్లి లక్ష్మణ్, అంజాగౌడ్,మదు, మహేష్, నవీన్,పుట్టి యాదయ్య,యువకులు పాల్గొన్నారు.

## మొగల్ రాజులను ఎదిరించిన ధీరుడు చత్రపతి శివాజీ....

కొల్చారం



నేటి యువత ఛత్రపతి శివాజిని స్ఫూర్తిగా తీసుకోవాలని, మొఘల్ రాజులను ఎదురించిన ధైర్యశాలి, ధీరుడు ఛత్రపతి శివాజీ అని మండల కేంద్రమైన కొల్చారం ఛత్రపతి యువజన సంఘం అధ్యక్షుడు పాల్వంచ దీక్షిత్ గౌడ్, అన్నారు. శివాజీ నామస్మరణ తో కొల్చారం గ్రామం మారుమోగింది. రహదారులన్నీ కాషాయ మాయం అయ్యాయి. బుధవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం లో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఛత్రపతి యువ సైన్యం ఆధ్వర్యం లో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. శివాజీ జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలిచిన విద్యార్థులకి బహుమతులు అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పెట్టరీ సాయి, సాకేత్, క్రాంతి కిరణ్ గౌడ్, శ్రీధర్, సాయి, విక్కి, అఖిల్, టెక్మల్ సాయి, పి.ప్రసాద్, వెంకటేష్, శ్రీహరి, సి హెచ్ మల్లేశం, సతెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భారత జాతి వీరత్వానికి ప్రతీక చత్రపతి శివాజీ

కొల్చారం



భారతజాతి వీరత్వానికి ప్రతీక చత్రపతి శివాజీ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) స్పష్టం చేశారు. చత్రపతి శివాజీ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం నాడు మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని అప్పాజీ పల్లి గ్రామంలో తన సొంత డబ్బులతో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత జాతి ముద్దుబిడ్డ ధైర్యానికి దేశభక్తికి మారుపేరు చత్రపతి శివాజీ అని కొనియాడారు. ఎంతో దైవభక్తి కలిగిన మహనీయుడు తల్లి మాట జవదాటని యోధుడు ధీరత్వానికి మారుపేరు చత్రపతి శివాజీ అని అన్నారు. ముందుగా డిజె సౌండ్ తో ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చత్రపతి శివాజీ భారీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కొబ్బరికాయలు కొట్టి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ధనరాజ్, గడ్డమీది నర్సింలు, ముత్యం గారి సంతోష్ కుమార్, మహేష్ గౌడ్, వేణు, దుర్గాప్రసాద్, శరత్, సాయి, ప్రవీణ్, రాజు, శ్రీధర్, మహేష్, భూమేష్, రాజశేఖర్, భూపాల్, నవీన్, ప్రేమ్ కుమార్, శ్రీశైలం, అశోక్, గణేష్, సాయికుమార్, రాజశేఖర్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ఉపవాసం బస్తిలలో వసతులు నీళ్లు, విధి దీపాలు ఏర్పాట్లు చేయాలి

జహీరాబాద్



స్ )మార్చ్ 2న రంజాన్ ఉపవాసం ప్రారంభ సందర్భంగా రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైనది ఇబ్బందులు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం పగడ్బందీగా ఏర్పాటు చేయాలని బి ఆర్ ఎస్ యువ నాయకుడు షేక్ సోహెల్ అన్నారు. రంజాన్ మాసం కోసం ముస్లిం సోదరి సోదరామణులు సంవత్సరం అంతా ఎదురు చూస్తూనే ఉంటారు ఎందుకంటే ముస్లిం లకు రంజాన్ మాసం పవిత్ర మైనది.ఇస్లాం మతం ఆచారాల ప్రకారం, ఉపవాసం విరమించడానికి ఉపవాసం ప్రారంభించే ముందు, సెహరీ, ఇఫ్తార్, నిర్వహిస్తారు. ప్రతి గ్రామంలో మైనారిటీ బస్తిలాలలో లైట్ల సౌకర్యం నీళ్ల సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ అధికారులకు కోరుకుంటున్నాను.సాహెరి టైంలో ముస్లిం సోదరులు మసీద్ కి వెళ్లడానికి ఇబ్బ%శీ%దు లకు గురౌతున్నారు. బస్తిలాలలో విధి లైట్ల సౌకర్యం త్వరలో కల్పించాలని కోరుకుంటున్నా%శీ%. రంజాన్ నెల రోజులు కఠినమైన ఉపవాస దీక్షలు పాటిస్తారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

-నేటి యువత శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి..

కౌడిపల్లి



శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి సందర్భంగా కౌడిపల్లిలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భరతమాత ముద్దుబిడ్డ మొగల్ సామ్రాజ్యంపై పోరాడిన మరాఠా యోధుడు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు పోల నవీన్, సందీప్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొని శ్రీ అభయ రామాయణం నుండి ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన, పోరాడిన యోధుడు శ్రీ చత్రపతి శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నవీన్ ప్రవీణ్ గౌడ్ జక్కి ఉదయ్ రామ్ తేజ్ టిల్లు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంకు బయలుదేరిన శివ స్వాములు

కౌడిపల్లి



కౌడిపల్లి మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి ఆలయం వద్ద శివ స్వాముల ఇరుముడి పూజా కార్యక్రమం జరిగింది గురుస్వామి రాములు ఆధ్వర్యంలో శివ స్వాములు ఇరుముడి ధరించి మల్లికార్జున స్వామి ఆలయం నుండి రామాలయం వరకు0 ఇరుముడితో బయలుదేరారు అనంతరం శ్రీశైల క్షేత్రానికి తరలి వెళ్లారు.

## శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి హుండీ లెక్కింపు

జహీరాబాద్



శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవస్థానం ఝరాసంగం నందు తేది: 19-02-2025 రోజున హుండీలు విప్పి లెక్కించగా (76) రోజులకు ఆదాయం రూ 28, లక్షల 7, వేల 500, రూపాయలు హుండీ లెక్కింపు ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు ఇన్స్పెక్టర్ రంగారావు ఈఓ శివ రుద్రప్ప, శ్రీ రాజరాజేశ్వర సేవ సమితి కామారెడ్డి జిల్లా మరియు శివ కేశవ స్వచ్ఛంద సేవ సమితి హైదరాబాద్ వారు, గ్రామస్తులు మల్లయ్య స్వామి, ఆర్చకులు హరి మహారాజ్, నాగయ్య స్వామి, వీరేశం వీరసంగయ్య, సిబ్బంది రమేష్, సాయి, రాజేష్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్గి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

జహీరాబాద్



సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల కేంద్రమైన బుధవారం నాడు పురస్కరించుకుని మల్గి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారని పత్రిక ప్రకటనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి, మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి మాజీ వార్డు సభ్యుడు విట్టల్ పాండు రెడ్డి బాలాజీ గౌడ్ మల్లేష్ గౌడ్ కృష్ణ సాయినాథ్ మహేష్ శ్రీకాంత్ సంతు రెడ్డి వెంకట్ ఘనంగా నిర్వహించి అనంతరం 41 రోజు నియమ నిష్టాలతో భక్తిశ్రద్ధలతో శివమాల ధరించి రెండు పూటలు స్నానాలు ఆచరించి పూజలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. బుధవారం నాడు గ్రామం నుండి ఇరుముడితో 12 జ్యోతిర్లింగంలో రెండవ జ్యోతిర్లింగంగా కర్నూలు జిల్లా శ్రీశైలంలో జ్యోతిర్లింగంలో పూజలు అందుకుంటున్న భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వాముల వారికి ఇరుముడి సమర్పించి తమ తమ ముక్కులు చెల్లించుకుంటా మని వారన్నారు.

## ఉమామహేశ్వర క్షేత్రంలో శివ స్వాములకు అన్నదానం చైర్మన్ బీరం మాధవరెడ్డి



నాగర్ కర్నూల్

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ సమీపంలో శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న, ఉమామహేశ్వర ఆలయంలో శివరాత్రిని పురస్కరించుకొని శివ స్వాములకు నాలుగు రోజులపాటు అన్నదానం నిర్వహిస్తున్నట్లు వనపర్తి శాసనసభ్యుడు తుడి మెగా రెడ్డి బృందం బుధవారం ఆలయం వద్ద సందర్శించి ప్రత్యేక పూజలు గావించిన అనంతరం ఆలయం వద్ద స్వాములకు అన్నదానం నిర్వహిస్తామని ముందుకు వచ్చారని ఉమామహేశ్వర చైర్మన్ మాధవ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బీరం మాధవరెడ్డి మాట్లాడుతూ శివరాత్రి పండుగను పురస్కరించుకొని వనపర్తి శాసనసభ్యులు తుడి మెగా రెడ్డి బృందం ఉమామహేశ్వర ఆలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని చైర్మన్ పేర్కొన్నారు. అదేవిధంగా భక్తులు దాతలు ఉమామహేశ్వర క్షేత్రంలో నిత్య అన్నదానానికి తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని భక్తులకు, దాతలకు ఉమా ఉమామహేశ్వర చైర్మన్ మాధవరెడ్డి విజ్ఞప్తి చేశారు. స్వాములకు అన్నదానం ఏర్పాటు చేసిన బృందానికి ఉమామహేశ్వరుడి కృపా కరుణాకటాక్షాలు ఆశీర్వాదం వారిపై ఉండాలని చైర్మన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరావు, శాసనసభ్యులు మెగారెడ్డి బృందం మన్సూర్, కృష్ణారెడ్డి ,పాలక మండలి సభ్యులు పవన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వనం ఝాన్సీ రాణి వర్ధంతి వేడుకలు



నాగర్ కర్నూల్

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో బిజెపి జాతీయ నాయకురాలు కీర్తి శేషవులు శ్రీమతి వనం ఝాన్సీ రాణి 14వ వర్ధంతి సందర్భంగా బిజెపి పట్టణ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మండికారి బాలాజీ, శివసేన రాష్ట్ర అధ్యక్షుడు శివాజీ హాజరై, వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వారు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి జాతీయ నాయకురాలు కీర్తి శేషులు వనం ఝాన్సీ రాణి ఆశయాలను ప్రతి ఒక్క బీజేపీ శ్రేణులు కొనసాగించాలని మండి కారి బాలాజీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండికారి బాలాజీ, తెలంగాణ రాష్ట్ర శివసేన రాష్ట్ర అధ్యక్షుడు సింకారురు శివాజీ, బిజెపి పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి శీను నాయక్, పార్టీ జిల్లా నాయకులు రంగినేని రవీందర్,, యాదవ సంఘం నాయకులు కాశన్న యాదవ్, చేనేత సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు శకుంతనం, అంజనీ మాత సేవా సమితి అధ్యక్షుడు రాజపుత్ర సునీత భాయ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, సీతారాల శివచంద్ర, చందులాల్ ,అంతటి వెంకటేష్, తేజస్విని, నేత వెంకటేష్ శర్మ, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి,పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



నారాయణపేట

నారాయణపేట జిల్లాలో ఈనెల 21వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి,నారాయణపేట జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజ్ వద్ద వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు చేస్తున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ సింగారం శివారులో ఉన్న ఎలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి చుట్టూ బరికేట్స్ ఏర్పాటు చేయాలని మరియు అప్పక్ పల్లి గ్రామ శివారులో పబ్లిక్ మీటింగ్ సంబంధించిన స్థలాలను పరిశీలించి పబ్లిక్ మీటింగ్ వద్ద భద్రతా ఏర్పాట్లను,పార్కింగ్ స్థలాలను పరిశీలించి పబ్లిక్ మీటింగ్ వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని పోలీసు అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది.సింగారం శివారులో నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని భద్రత పరమైన సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ లింగయ్య,సిఐ శివ శంకర్,ఎస్ఐ లు రాముడు,వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 30 కోట్లతో బషీరాబాద్ టు కరణ్ కోట్ డబుల్ రోడ్డు పనులు ప్రారంభం

**ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి**

బషీరాబాద్



బషీరాబాద్ టు కరణ్ కోట్ 30 కోట్లతో డబుల్ రోడ్డు పనులు ప్రారంభమైనవి మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంలో మాధవరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అసెంబ్లీ ఎన్నికలు మాట ఇచ్చారు మాట నిలబెట్టుకున్నారు తాండూర్ ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి బషీరాబాద్ టు కరణ్ కోట్ డబుల్ రోడ్డు కు 30 కోట్ల నిధులు మంజూరు చేసి వెంటనే వీటికి పనులు హిటాచితో రోడ్డుకు ఇరువైపులా పనులు ప్రారంభించారు కాబట్టి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి మా గ్రామ తరపు నుండి ప్రత్యేక ధన్యవాదాలు అని పేర్కొన్నారు వెంబడి డబుల్ రోడ్డు పూర్తి అవుతే జీవన్గి గ్రామం నుండి తాండూర్ కి 18 కిలోమీటర్లు సమయం కూడా తక్కువ అవుతుందని అన్నారు. మా గ్రామానికి ఎమ్మెల్యే సహకారంతో ఇంకా కావాల్సిన నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పథకంలో ముందు ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ భావితరానికి స్ఫూర్తి దాయకం

మోమిన్ పేట



మోమిన్ పేట్ మండల కేంద్రంలో గల చక్రం పల్లి లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరాఠా యోధుడు ధర్మ పరిరక్షకుడు భ రత మాత ముద్దు బిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బాల్ రెడ్డి బాలరాజు గౌడ్ కబీర్ రెడ్డి నరేష్ గౌడ్ బ్రహ్మానందరెడ్డి తేజ గౌడ్ అనంతయ్య నగేష్ శ్రీనివాస్ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ఆర్టీసీ బస్సు ఢీకొని బాలుడు మృతి

బషీరాబాద్



ఆర్టీసీ బస్సు ఢీకొని బాలుడు మృతి చెందిన సంఘటన ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం తేదీ: 19.02.2024 న సుమారు సాయంత్రం 4:30గంటలకు టాకీ తండాకి చెందిన రాథోడ్ వెంకటేష్ యొక్క కుమారుడు అయిన రాథోడ్ శ్రీరామ్ తండ్రిరాథోడ్ వెంకటేష్, వయస్సు 07 సంవత్సరాలు, వృత్తి విద్యార్థి, కులం ఎస్టి లంబాడా,అను బాలుడు తన గ్రామం టాకి తండాలో గల రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా, అంతలో తాండూర్ నుండి క్యాద్గిర వైపు వెళు తున్న ఒక ఆర్టీసీ బస్సు బిఆర్ నెం: టీఎస్ 34 టి ఏ 6545 యొక్క డ్రైవర్ తన వాహనాన్ని అజాగ్రత్తగా మరియు నిర్లక్ష్యంగా నడుపుతూ ఎదురుగా ఉన్న అతని కుమారుడు రాథోడ్ శ్రీరామ్ ను ఢీ కొట్టాడు. దీని ఫలితంగా అతని కొడుకు తల, ఛాతీ మరియు ఇతర శరీర భాగాలపై రక్తగాయాలు కావడంతో. వెంటనే కుమారుడిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో తాండూరులోని మాతా శిశుసంక్షేమ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం డ్యూటీ వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఆయన కుమారుడిని హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి రిఫర్ చేయగా.వారు ఎం సి హెచ్ నుండి హైదరాబాద్ వెళ్ళుటకు బయటకు వస్తున్న సమయంలో అతని కుమారుడు మరణించాడు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇట్టి విషయమై బస్ యొక్క డ్రైవర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## పోలేపల్లి ఎల్లమ్మ దర్శనానికి 21న రానున్న సీఎం

**బందోబస్తును పరిశీలించిన జిల్లా ఎస్పీ కే సత్యనారాయణ.**

బొంరాస్ పెట్ /దుద్యాల్



దుద్యాల మండల పరిధిలోని పోలేపల్లి లో వెలసిన శ్రీ పోలేపల్లి రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలకు ఈ నెల 21 న ఎల్లమ్మ తల్లి దర్శనానికి గౌరవ ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు హాజరవుతున్న సందర్భంగా వారం రోజు పోలీస్ యంత్రాంగం జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి, పరిగి శ్రీనివాస్ మరియు కొడంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి గార్లతో కలసి ముందస్తుగా బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. జిల్లా ఎస్పీకె సత్యనారాయణ మాట్లాడుతూ భద్రత విషయంలో లోటు రాకుండా చూసుకోవాలి సిబ్బందికి సూచనలు చేశారు.

## మండల వ్యాప్తంగా శివాజీ జయంతి ఉత్సవాలు



బొంరాస్ పెట్

బొంరాస్ పెట్ మండల పరిధిలోని గ్రామాలలో అనేక గ్రామాలలో బుధవారం రోజు హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి ఉత్సవాలను బొంరాస్ పెట్ , రేగడి మైలారం, హిందూ యువ వాహిని - తుంకిమెట్ల శాఖ. ఈ కార్యక్రమంలో హిందూ నాయకుల, యువకులు డీజే లతో బైక్ ర్యాలీ నిర్వహించారు.

## పన్నుల వసులో బషీరాబాద్ మండలం 50 శాతం పూర్తి

బషీరాబాద్



బషీరాబాద్ మండలం 36 గ్రామపంచాయతీలో 2024 –25 సంవత్సరంగాను పాత బకాయిలు 33 లక్షల 66,749 రూపాయలు వసూలు చేయవలసి ఉందని బషీరాబాద్ ఎంపీడీవో విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ మండలంలో 36 గ్రామపంచాయతీలో ఇప్పటివరకు వసూలు చేసిన పన్నులు 17 లక్షల 77, వేల పది రూపాయలు పనులు వసూలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మిగతా బకాయలు పన్నులు 15,82, వేల 225 రూపాయలు మార్చ్ 31 వరకు 100 శాతం పూర్తి చేస్తామని అన్నారు. 50 శాతం పన్నులు వసూలు చేసిన 36 గ్రామ పంచాయతీల కార్యదర్శులను అభినందించారు. ఇప్పటివరకు 50 శాతం పన్నులు వసూలు చేసి బషీరాబాద్ మండలం ముందంజలో ఉందని అన్నారు. వివిధ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులకు మిగతా పన్నులు కట్టడానికి ప్రజలు సహకరించాలని సూచించారు.

## అంత్యక్రియలు కోసం ఆర్థిక సహాయం

తాండూర్



తాండూరు పట్టణం రాజీవ్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దత్తుఅనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ తాండూర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీనివాస్ ద్వారా విషయం తెలుసుకున్న డాక్టర్ సంపత్ కుమార్ మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అంతక్రియల కోసం తనవంతుగా కాంగ్రెస్ నాయకుడు వడ్డే శ్రీనివాస్, జిలాని, శ్రీనివాస్ ముదిరాజ్, నరేష్, చిన్న, షేక్ బాబాల ద్వారా ఆర్థిక సాయం అందజేశారు.

## మండల కేంద్రంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల



కుల్కచర్ల

చత్రపతి శివాజీ ఉత్సవాలను కుల్కచర్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆఫీసు నందు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శివాజీ తన 17 ఏళ్ల వయసులోని మొగల్ సామ్రాజ్యంపై యుద్ధం చేసి వారి దురగాతలకు చరమగీతంపాడి మరాఠా హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించడానికి పేర్కొన్నారు

## అలీయా బేగంకు న్యాయంచేయాలని కుటుంబాన్ని ప్రభుత్వం అండగా ఉండాలని

**కలెక్టర్ గారిని కలసిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు అసద్ ఖాన్**



సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి గారితో సమావేశమయ్యారు.జిల్లాలోని మునిపల్లి మండలములోని అనంతరం గ్రామంలో 10వ తరగతి చదువుతున్న బాలికను దారుణంగా బండ రాళ్ళతో కొట్టి చంపిన సంఘటన గురించి చర్చించి, బాలికను హత్య కేసులో ఎంతటి వారైనా ఎవరిని ఉపేక్షించకుండ న్యాయంలో జాప్యం లేకుండా ఈ ఘోరమైన నేరంలో పాల్గొన్న వ్యక్తులందరిపై తక్షణ చర్య తీసుకోవాల్సిన అవసరం గురించి వివరించడం జరిగింది.ఈ సంఘటనతో మేము చాలా తీవ్ర ఆందోళనలకు గురయ్యాము. ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వాము పరంగా ఆర్థికంగా,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పిస్తూ అన్ని రకాలుగా ఆదుకోవాలని, శిక్షర్హులను న్యాయం పరంగా విచారణ జరిపి నిష్పక్షపాతంగా నిందితులందరి అరెస్టులను వేగవంతం చేయాలని,మేము జిల్లా కలెక్టర్‌ను కోరడం జరిగింది.కలెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి, ప్రతిస్పందిస్తూ ఈ విషయాన్ని జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌తో చర్చిస్తానని, బాధ్యులందరిపై సత్వర మరియు తగిన చర్యలు తీసుకునేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## నేటి యువతరానికి ఆదర్శప్రాయులు చత్రపతి శివాజీ మహరాజ్

అబ్దుల్లాపూర్ మెట్టు

శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిసందర్భాన్ని పురస్కరించుకొని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి డివిజన్ పరిధిలోని బొమ్మలగుడి, శివాజీ చౌరస్తా, కొప్పుల నర్సింహ్మా రెడ్డి రోడ్డు, జడ్జ్ కాలనీ, ఎల్.బి నగర్ వార్డు కార్యాలయం వద్ద నిర్వహించిన 395వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చత్రపతి మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడుతూ శివాజీ మహారాజ్ చెప్పిన కొన్ని స్ఫూర్తినిచ్చే మాటలు మీరు ఉత్సాహంగా ఉన్నప్పుడు పర్వతం కూడా మట్టి కుప్పలా కనిపిస్తుంది,స్వేచ్ఛ అనేది ఒక వరం దీనిని ప్రతి ఒక్కరూ పొందే హక్కు ఉంది స్త్రీలకున్న హక్కుల్లో గొప్పది తల్లికావడమే,ఇంకా ఎన్నెన్నో ఇలాంటి స్ఫూర్తిదాయకమైన మాటలను చెప్తూ ప్రజలను ఉత్తేజపరిచే విధంగా ముందుకు తీసుకెళ్లే వారిని అన్నారు.

## వెట్టి చాకిరి నుంచి బాల కార్మికులకు విముక్తి

**వెట్టి చాకిరి చేపిస్తే.. శిక్ష తప్పదు**

**అచ్చంపేట ఆర్డిఓ మాధవి**

**లేబర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ రూపొందించిన వాల్ పోస్టర్ విడుదల**



నాగర్ కర్నూల్

వెట్టిచాకరి నుంచి బాల కార్మికులను విముక్తి చేయడం జరిగిందని, బాల కార్మికులతో వెట్టి చాకిరి చేపిస్తే శిక్షలు తప్పవని అచ్చంపేట ఆర్డిఓ మాధవి పేర్కొన్నారు.మానవ అక్రమరవాణానివారణపై ,అవగాహనలో భాగంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ రూపొందించిన వాల్ పోస్టర్లను మంగళవారం ఉప్పునుంతల తహసిల్దార్ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. కాగా వెట్టి చాకిరీలో ఉన్నా ఇద్దరు బాల కార్మికులను విముక్తి చేయడం జరిగిందని ఆర్డిఓ మాధవి మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాధవి మాట్లాడుతూ వెట్టి చాకిరి ఇతర పనుల కోసం మనుషులను ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట డిటి కేశవులు, అచ్చంపేట ఎస్సై రమేష్, ఆదివాసి సాలిడారిటీ కౌన్సిల్ లీగల్ అడ్వైజర్ విజయరాజు, పీపుల్స్ యూనియన్ ఫర్ లిబర్టీ, ఆయన జస్టిస్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ భూపతి, పి విష్ణు, ఎఫ్ ఎస్ డి సమస్త ప్రతినిధులు కే మహేష్, ఏ వెంకటరాజు, బి మహేష్, జయప్రకాష్, కోనేరు సమస్య నుండి అంజి స్థానిక రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు



నాగర్ కర్నూలు

రాష్ట్రస్థాయి నాల్గవ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం క్రీడాకారులకు ఎంతో ఉపయోగ పడుతుందని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ఐతోల్ గ్రామ పరిధిలో బుధవారం రోజు తిమ్మాజిపేట వాలీబాల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 28/2/2025నుండి 01/03/2025 నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ వాల్ పోస్టర్ ను ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారి యొక్క క్రీడలకు సహాయ సహకారం అందిస్తోందని రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని క్రీడాకారులకు గుర్తించి అథ్లెటిక్స్, ఒలంపిక్స్,అదేవిధంగా జాతీయస్థాయిలో క్రికెట్ పోటీ లకు సెలెక్ట్ కావడానికి కష్ట పడితే తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం గురించి సహాయ సహకారం అందించడానికి కృషి చేస్తుందని. క్రీడల పట్ల చిత్తశుద్ధితో ఆడితేనే రాష్ట్రానికి దేశానికి పేరు వస్తుందన్నారు. అనంతరం ఆర్గనైజర్లు సందీప్,విష్ణు, సెహ్వాగ్, మాట్లాడుతూ ప్రథమ బహుమతిగా నలభై వేల రూపాయలు, రెండవ బహుమతిగా 20 వేల రూపాయలు, మూడవ బహుమతి గా 10 వేల రూపాయల బహుమతులను విజయం చెందిన జట్టులకు ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పాల్గొంటారని ఆర్గనైజర్లు తెలిపారు.

## వెల్మకన్నె గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



కౌడిపల్లి

కౌడిపల్లి మండల పరిధిలో వెల్మకన్న గ్రామంలో శివాజీ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేసిన శివాజీ శోభ యాత్రకు ముఖ్య అతిధిగా వచ్చి శివాజీ మహారాజ్ శోభ యాత్రను ప్రారంభం చేసిన కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి సందర్భంగా మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన పోరాడి యోధుడు శ్రీ చత్రపతి శివాజీ ఆశాల సాధనకు యువకులకు కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్ యువకులు రాకేష్, అశోక్, రాజు, బాల్ లింగం, మహిపాల్ , భూమయ్య, మహేష్, సుమంత్, ఉదయ్, సాయి వివేక్, భారత్, అరుణ్, భాను, అరవింద్, వెంకటేష్, మనోజ్, సుజన్, నంద కిషోర్, భూమేష్, ప్రవీణ్, శ్రీధర్, మహేష్, సాయి గౌడ్, గణేష్, ప్రణీత్, శివ మరియు గ్రామ యువకులు శివాజీ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు

# ఆదర్శనీయుడు శివాజీ మహారాజ్

**గ్రామానికి రెండు వైపులా ఇద్దరు మహనీయుల విగ్రహాలు**

**ప్రజా ప్రభుత్వంలో ప్రశాంతత కోరుకునే వ్యక్తిగా ముందుకు**

**రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులు**

**తాండూర్లో ప్రశాంతతను కోరుకున్నందుకే తన వెంట వచ్చారు**

**శివాజీ యువజన సంఘం ప్రతినిధులను అభినందించిన ఎమ్మెల్యే**

**తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**శివాజీ యువజన సంఘానికి 50వేలు ప్రకటించిన మురళి కృష్ణ గౌడ్**





తాండూర్

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం మల్కాపూర్ గ్రామంలోని చత్రపతి శివాజీ యువజన సంఘం ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజు విగ్రహాన్ని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమములు ఎమ్మెల్యే మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ తన చిన్నతనంలోనే ఓ పట్టుదల గల వ్యక్తిగా ముందుకు వెళ్లాడని గుర్తు చేశారు. తల్లి చెప్పిన మాటకు జవదాటకుండా ఓ ప్రణాళిక అబద్ధంగా ముందుకు వెళ్లిన మహానీయుడు చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. నేటి యువత చత్రపతి శివాజీ మహారాజును ఆదర్శంగా తీసుకొని ఒక లక్ష్యం దిశగా అడుగులు వేయాలన్నారు. నియోజక వ్యాప్తంగా అన్ని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని చెప్పారు. రాజకీయంగా గాని వ్యక్తిగతంగా కూడ తాను ఎలాంటి విభేదాలకు చోటివ్వనని కరకండిగా చెప్పారు. తాండూర్లోని యువత ప్రశాంతతను కోరుకోవడం తోనే తనకు తక్కువ కాలంలోనే తాండూర్ ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారన్నారు. గ్రామానికి చెందిన యువకులు శివాజీ యువజన సంఘాన్ని ఆదర్శవంతమైన సంఘంగా తీర్చిదిద్దేందుకు ముందుకు వెళ్లాలి అన్నారు. ఆ మహనీయుల ఆశ సాధన కోసం కలిసికట్టుగా ఉండాలన్నారు. గ్రామానికి వచ్చే ద్వారం వద్ద రెండు వైపులా ఓ మహనీయుల విగ్రహాలు అందరిని కనువిందు చేస్తాయన్నారు. ఓవైపు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహము, మరోవైపు బీద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేరుగాంచిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయడం ఓ అరుదైన సంఘటన అన్నారు. అనంతరం వికారాబాద్ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ యువజన సంఘాన్ని అభినందిస్తూ వారికి కావలసిన ఆర్థిక సహాయంగా రూ 50వేల రూపాయలు ఇస్తానని ప్రకటించారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన నాయకుడు ఆర్ సి గౌడ్( చంద్రశేఖర్ గౌడ్) శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కోసం ఒక లక్ష 11 రూపాయల విరాళం అందజేసినట్లు ఆ సంఘం ప్రతినిధులు చెప్పారు. అదేవిధంగా కార్యక్రమానికి వచ్చిన అతిథులను యువజన సంఘం ద్వారా శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాలెడ్డి, గని కార్మిక సంఘం పిఐసి చైర్మన్ పండరి, మాజీ ఎంపీటీసీలు రఘునందన్ రెడ్డి,రవి సిందే, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్,ఆర్సీ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుర్రంపల్లి రాందాస్, శంషుద్దీన్, మల్లేశం, బి నర్సింలు, మహేష్, జగదీష్,రఘు గౌడ్, తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.



మోమిన్ పేట్

మోమిన్ పేట మండల కేంద్రంలో గల ఎనికే పల్లి గ్రామానికి చెందిన దాసరి నాగయ్య విజయ దంపతుల కుమారు డి వివాహం వికారాబాద్ లోగల కొండ బాలకృష్ణ రెడ్డి ఫంక్షన్ హాల్ లో వివాహ వేడుకకు హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వధూవరులను ఆశీర్వదించారు వారితో పాటు జిల్లా నాయకులు బంధువులు వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సరస్వతి శిశు మందిర్ లో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

పరిగి



వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో చత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల అధ్యాపకులు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. శివాజీ మహారాజ్ భారతదేశానికి గొప్ప వీరయోధుడని, ధైర్యసాహసాలతో స్వరాజ్య స్థాపనకు కృషి చేసిన మహానీయుడని విద్యార్థులకు శివాజీ మహరాజ్ గురించి ఉపాధ్యాయులు వివరించారు. ప్రతి ఒక్కరూ శివాజీ మహరాజ్ ఆదర్శంగా తీసుకుని తమ ఆశయసాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గం చెరువు గ్రామంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



మోమిన్ పేట్

మోమిన్ పెట్ శివాజీ మహారాజ్ ఆశయాలకు ఆదర్శంగా యువత నడుచుకోవాలని వికారాబాద్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జీ వడ్ల నందు పేర్కొన్నారు. బుధవారం మోమిన్ పేట మండలం దుర్గం చెరువు గ్రామ పెద్దలు యువ నాయకులు చత్రపతి శివాజీ జాతీయ వేడుకలు ఎంతో సంతోషంగా జరుపుకోవడం జరిగింది మేకవనంపల్లి, పలు గ్రామాలలో కాషాయ జెండాలను పట్టి ర్యాలీ నిర్వహించారు. ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతు యువత శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టుకొని గ్రామ గ్రామాలలో ఛత్రపతి లాంటి వీరులు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీస్తు శకం 1630లో ఫిబ్రవరి 19వ తేదీన మహారాష్ట్ర పూణే జిల్లాలో ఉన్న జనార్‌లోని శివనీర్ కోటలో జిజియాబాయ్, షహాజీ దంపతులకు శివాజీ జన్మించారు. ఆయన తల్లి క్షత్రియ వంశీయురాలు. శివాజీ పుట్టకముందే పుట్టిన వారంతా చనిపోవడంతో, ఆమె శివపార్వతులను పూజించగా శివాజీ క్షేమంగా ఉన్నాడు. దీంతో ఆయనకు శివాజీ అనే పేరు పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోమిన్ పేట మండల బిజెపి మాజీ అధ్యక్షులు భుజంగరెడ్డి, గ్రామస్తులు, యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**-సిరిగిరిపేట్ తారు రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**




తాండూర్

తాండూరు మండలం సిరిగిరి పేట్ గ్రామానికి వెళ్ళే తారు రోడ్డు నిర్మాణం పనులను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పలువురు నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి కూడా నిధులు కేటాయించి బీటి రోడ్డు పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు నిర్మాణం పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు కార్యచరణ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు వడ్డె శ్రీనివాస్ అజ్మత్ అలీ, హరీశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఉదయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,పలువురు నాయకులు ఉన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

బషీరాబాద్



ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పిర్యాదురాలు అయినటువంటి హరిజన నర్సమ్మ భర్త లేట్ రామచంద్రప్ప వయస్సు 45 సంవత్సరాలు ఎస్సీ మాదిగ నీలపల్లి గ్రామం తేది 17-02-2025 ఉదయం 10:00గంటల ప్రాంత%శీ% లో పెద్ద కూతురు కొడుకు అనారోగ్యం కారణం చేత తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిస్తా నిమిత్తం అక్కడే ఉన్నాను తేది 18-02-2025 నాడు రాత్రి 10:00 గంటలకు మా బావ కొడుకు హరిజన్ శామప్ప ఫోన్ చేసి నీ కొడుకు ఇంట్లో ఎవరులేనిది చూసి దూలానికి చిరతో ఉరివేసుకున్నాడు అని తెల్పగా వెల్లి చుడాగా నిజముగా ఉంది నా యొక్క కొడుకు అనగా మృతుడు అయినటువంటి సాగర్ తండ్రి రాంచేందర్ యస్సు 25 సంవత్సరాలు కులం ఎస్సీమాదిగ వృత్తి లేబర్ నీలపల్లి గ్రామం కొంత కాల%శీ%గా నా కొడుకు కడుపు నొప్పి తో బాధపడుచున్నాడు..కడుపు నొప్పి బరించలేక ఉరివేసుకుని చనిపోయాడు నా కొడుకు మరణం పట్లా యెవరి పైనా అనుమానం లేదు అని పిర్యాదురాలు పిర్యాదు ఇవ్వాగా కేసు నమోదు చెసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సొసైటీ చైర్మన్, ప్రత్యేక అధికారి (తహసిల్దార్)



బషీరాబాద్

బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామ పంచాయితీలో ఎంజిఎన్ఆర్జిఎస్ లో మంజూరైన 12 లక్షల సీసీ రోడ్డు పనులకు బుధవారం రోజు సొసైటీ చైర్మన్ మాధవరెడ్డి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి(తహసీల్దార్) వెంకటేష్, పనులు ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి శ్రీహరి నగేష్ శంకర్ రెడ్డి సంగారెడ్డి, గ్రామ పెద్దలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## భర్తతో గొడవపడి భార్య అదృశ్యం

వెల్దుర్తి



భర్తతో గొడవపడి భార్య అదృశ్యమైన సంఘటన వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం వెల్దుర్తి మండలం లోని ఉప్పు లింగాపూర్ తండాలో నివాసం ఉంటున్న కేతావత్ రవి భార్య ఐన కేతావత్ 32స",భర్తతో గొడవపడి మంగళవారం రోజు తన బిడ్డ చదివే స్కూల్ కి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి, తిరిగి రాకపోవడంతో, ఆందోళన పడ్డ కుటుంబ సభ్యులు బుధవారం వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు, కుటుంబ సభ్యులు తెలిపిన ఫిర్యాదు మేరకు వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఏబీవీపీ-పరిగి శాఖ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



పరిగి

ఏబీవీపీ-పరిగి శాఖ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం పట్టణ కేంద్రంలో జెండా ఆవిష్కరణ అనంతరం శివాజీ మహారాజ్ చిత్రానికి పూలమాలతో నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ పరిగి నగర కార్యదర్శి ఎన్.గణేష్ నాయక్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ క్రీస్తు శకం 1630లో ఫిబ్రవరి 19వ తేదీన మహారాష్ట్ర పూణే జిల్లాలో ఉన్న జనార్లోని శివనీర్ కోటలో జిజియాబాయ్, షహాజీ దంపతులకు శివాజీ జన్మించారాని, మొఘల్స్ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తు.. 1680 ఏప్రిల్ 3న మహాకాళిలో ఐక్యమైపోయారాని అన్నారు. స్వరజ్యంకోసం చిన్న వయసులోనే కత్తిని పట్టి, భీకర యుద్ధాలు చేసిన శివాజీ మహారాజ్ ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఎప్పుడైన కష్టాలు వచ్చిన వాటిని చూసి భయపడకుండా ధైర్యంతో పోరాడాలని అన్నారు. అణువణువున ధైర్యం, పరాయిల గడపలో ఉన్న మొక్కవోనీ ధైర్యం, అపర రాజకీయ దురంధరుడు, ధీశాలీ..ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశీస్సులు మీకు ఉండాలని ఆయన మార్గంలో మనం అంతా నడిచే విధంగా మనలో మంచి సంకల్పం ఆయన కల్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ కార్యకర్త శ్రీశైలం, సాయి గణేష్, ఏబీవీపీ కార్యకర్తలు సంయుక్త కార్యదర్శి ప్రశాంత్, ఎస్ఎఫ్డి భీమ్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ రాఘవేంద్ర, మహేష్, నందు, నవీన్, ప్రేమ్, సాయి, హరి విద్యార్థులు తుదితులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను ప్రవేశపెట్టిన కేంద్రం

**-సిపిఎం ఆధ్వర్యంలో నిరసన జ్వాలలు**

**-పేదలు, వ్యవసాయ రంగాలపై చిన్న చూపు**

**-సిపిఎం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ విమర్శ**

తాండూర్




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టింది ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని సిపిఎం జిల్లా నాయకుడు శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. బుధవారం రోజు తాండూర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్య క్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే. శ్రీనివాస్, యు బుగ్గప్పలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు మౌళిక వసతుల కేటాయింపులు తగ్గించి, సంపనులకు రాయితులు పెంచిందని విమర్శించారు.అదే విదంగా వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతుధర కూడ కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 50 శాతం నిధులను పెంచాలని, అలాగే పట్టణ ప్రాంత ప్రజలకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి సబ్సిడీ పెంచాలని, మహిళా శిశు సంక్షేమ శాఖకు నిధులు కేటాయించి, స్కీమ్ వర్కర్లకు గౌరవ వేతనంలో కేంద్రం వాటా పెంచాలని కోరారు. ప్రత్యామ్నాయ ప్రతి పాదనతో పార్లమెంట్లో ఫైనాన్స్ ఆమోదం చేయాలని డిమాండ్ చేశారు.లేనిచో దేశవ్యాప్తంగా సిపిఎం , వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన ఉదృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం సిపిఎం ,నాయకులు మహిబూబ్, రాజు,లాలప్ప, వెంకటేష్, బాలస్వామి శేఖర్,తదితరులు పాల్గొన్నారు..

## అండర్ 14 ట్రాయథ్లాన్ ఎ పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన మట్టిలో మాణిక్యం టీ ప్రణవి

బషీరాబాద్



11వ టీఎస్ స్టేట్ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ అండర్ 14 ట్రాయథ్లాన్ ఏ స్టేట్ లెవెల్ గోల్డ్ మెడల్ సాధించిన మట్టిలో మాణిక్యం టి ప్రణవి, వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతటి గ్రామానికి చెందిన తలారి సురేష్ కూతురు ప్రణవి టీఎస్ రెసిడెన్షియల్ (నార్సింగ్) లో చదువుతూ మంగళవారం రోజు ఉస్మానియా యూనివర్సిటీ తార్నాక హైదరాబాదులో నిర్వహించినటువంటి 11వ టీఎస్ స్టేట్ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ అండర్ 14 ట్రాయథ్లాన్ ఎ పోటీలో రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్ ,లో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. ఇట్టి విజయానికి ప్రోత్సహించిన సోషల్ వెల్ఫేర్ స్కూల్ సెక్రెటరీ వర్షిని, ఇండియన్ కోచ్ నాగపూర్ రమేష్, సోషల్ వెల్ఫేర్ నర్సింగ్ ప్రిన్సిపాల్ పి సుజాత, కోచ్ నాగరాజ్, సాజి, ఎస్ కార్డ్ అలవేలు. ఈ సందర్భంలో సురేష్ మాట్లాడుతూ గోల్డ్ మెడల్ సాధించిన ప్రణవికి సహకరించిన సెక్రెటరీ మేడంకి కోచ్ కు ప్రిన్సిపాల్ కు , ఎస్ కార్డ్, ఉపాధ్యాయులకు వీరందరికీ ప్రత్యేక ధన్యవాదములు అని సురేష్ తెలిపారు.